నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 28 జూన్ 2024 | పేజీలు 13

ఉరవకొండలో తాగునీటి సరఫరాకు

# సత్వర చర్యలు చేపట్టండి

**ఏపీ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**పట్టణములోని 21వార్డులకు ట్యాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సరఫరా జరగాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఎహసాన్ బాషా కి ఫోన్ ద్వారా మంత్రి ఆదేశాలు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఏపీ రాష్ట్ర ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏహాసాన్ భాష కు ఆదేశాలు జారీ చేశారు. ఉరవకొండ పట్టణంలోని 21వ వార్డులలో నెలకొన్న తాగునీటి ఎద్దడి తన దృష్టికి రాగా మంత్రి పయ్యావుల కేశవ్ తక్షణమే స్పందించారు. గురువారం విజయవాడ నుంచి చరవాణి ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏహసాన్ భాషాతో మంత్రి

02

**మాకు ఆ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు తెలుసు.. ఎమ్మెల్యేలు సుపరిచితులు, మంత్రులు మా నియోజకవర్గపు బంధువులే. ఇక అధికారులా జిల్లా కలెక్టర్ల నుండి పంచాయతీ కార్యదర్శుల వరకు మేము ఎంత చెబితే అంతే.. ఎవరెవరికి ఏమేమి అందించాలో అన్నింటిని తాంబూలంలో పెట్టి మరి కావలసిన వారికి కావాల్సింది అందించాం.. అంటూనే అందమైన కాంతలు, ఖరీదైన ఫారిన్ లిక్కర్, విదేశీ యాత్రలు అంటూ దొంగ డబ్బును హా హా హా సిటీలో ప్లాట్లు, విల్లాల పేరుతో దాచిఉంచేశారు. ఇందులో పోలీస్ అధికారులు, ప్రముఖ వైద్యులు, లాయర్లు, పార్టీలకు సంబంధం లేకుండా రాజకీయ పార్టీల నాయకులు, తప్పు చేస్తున్న వారిపై చర్యలు తీసుకునే ఏసీబీ, విజిలెన్స్, ఐటీ, జిఎస్టి, రిజిస్ట్రేషన్, పంచాయతీ అధికారులు, మరీ ముఖ్యంగా అహుడా అధికారులు ఇలా ఒక్కరేంటి, ఎందరో నల్లధనాన్ని దాచేందుకు అవకాశం ఇచ్చి మసి పూసి, మారేడు అంటే ఇదే అన్నట్లుగా తప్పుడు పనులు చేసి అడ్డంగా సంపాదించి ప్రభుత్వానికి చూపని లెక్కలను దొంగ లెక్కలుగా దాచిన సొమ్మును ఆ భూమిపై పెట్టిస్తున్నారు.**

అనంతపురం, మేజర్ న్యూస్ (ప్రత్యేక ప్రతినిధి)

- తెరచాటు వ్యవహారంలో కీలకంగా అహుడా లక్ష్మి
- పాపపు భూ పనిలో పాలుపంచుకున్న ఓ సబ్ రిజిస్ట్రార్

## హాం ఫ్హాం గా.. పలు బ్యాంకులలో మాయా రుణాలు

**ఆదాయపు పన్ను శాఖకు రూ.పాతిక కోట్లకు పైగా పంగనామాలు!!!**



**వడ్డించేవాడు మనవాడైతే...**

హా...హా...హా ఆ సిటీలో అదే అనంత రూరల్ పరిధిలోని ఆ టౌన్ సిటీలో. ఇక్కడ అక్రమాస్తిపరుల తప్పేమీ లేదు. వడ్డించేవాడు మనవాడైతే ఏ విస్తరిలో కూర్చున్నా వేటికి కొదవ ఉండదు అన్నట్లుగా ఆ వెంచర్ కు సంబంధించిన బిల్డర్స్ అక్రమ కాసుల కలవారినే కలరింగ్ ట్రాప్ చేస్తున్నారు. తమ వద్ద ప్లాటు, విల్లా కొనుగోలు చేసిన వారికి కావలసిందివారు ఊహించనిది బహుమతులుగా ఇస్తూ వారి మాయలో పడేసుకుంటున్నారు.

- అక్రమ కాసులు కల వారికే కలరింగ్ ట్రాప్
- ఐటి, జిఎస్టి, ఏసీబీ, దర్యాప్తు అధికారులకు రూ.కోట్లలో తాయిలాలు
- లో.. చం.. కే.. ప్ర.. అన్నలూ అంటూ నేటికీ వీడని నేతల జపం

# హా..హా..హా..సిటీ!!



## ఇది రూ.100 కోట్ల నల్లధనం వెంచర్ కొత్తకోణం

కథనం-3

04

## సార్వత్రిక ఎన్నికల్లో మీ సేవలు అద్భుతం



**అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలు**

**సిబ్బందితో కలిసి భోంచేసిన డి.ఐ.జి, ఎస్పీలు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికలలో శ్రమించిన ప్రతీ ఒక్క పోలీసు సిబ్బందికి అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి, జిల్లా ఎస్పీ గౌతమిసాలి కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి ఘటన మినహా యావత్తు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగించడం సమిష్టి కృషి ఫలితమేనని వెల్లడించారు. నామినేషన్ల ఘట్టం, పోలింగ్ మరియు కౌంటింగు ప్రక్రియలలో హెూంగార్డుల నుండీ పోలీసు అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేత... ఆతర్వాత పోలీస్ కన్వెన్షన్ హాలులో

మిగతా 02

# డీ"ఛీ"పీ!!

## అనంత ప్లానింగ్ పక్కదారి!

**అనంతపురం నగరపాలక పరిధిలోని ప్లానింగ్ విభాగం పూర్తిగా పక్కదారి పడుతోంది. ఎప్పటికప్పుడు ఇక్కడి ఓ ఉన్నతాధికారి తనదైన రీతిలో భారీ వసూళ్లకు తెగబడుతున్నారని సమాచారం. కింది స్థాయి సిబ్బంది చర్యలు తీసుకుందాం అనుకున్నా వారికి సైతం రాజకీయ ఒత్తిళ్ళంటూ చర్యలపై మీన మేషాలు లెక్కబెడుతున్నారని తెలిసింది.**

అనంతపురం, మేజర్ న్యూస్



## అక్రమ కట్టడాల్లో భారీగా వసూళ్లు

- పాలకుల ఒత్తిళ్లంటూ చర్యలపై మీన మేషాలు
- మీడియాకు డొంక తిరుగుడు సమాధానం
- వరుస కథనాలపై ఐఏఎస్ లకు తప్పుడు సంకేతాలు

**రిలయన్స్ ట్రెండ్స్ పక్కన అనధికారిక సెల్లార్ అదనపు నిర్మాణాలతో ... ఓ రెండుసార్లు కాసుల కోసం పాక్షిక తొలగింపులు**

**అలెక్య ఫంక్షన్ హాల్ ఎదురుగా ఓ పాత ఇంటిపై అదనంగా రెండు ఫ్లోర్స్**



పలు భవంతులను చూపుతూ 'మేజర్ న్యూస్' పక్కా ఆధారాలతో నివాసానికి అనుమతి తీసుకొని కమర్షియల్ గా, అనధికారిక సెల్లార్లు, అనధికారిక సెల్లార్‌లో షాపు రూములు, అనుమతి ఒకలా నిర్మాణాలు అదనంగా ఇలా ఎన్నో అక్రమ కట్టడాలను కంటికి కట్టినట్లుగా "నేటి దినపత్రిక సూర్య" లో ప్రచురించింది. అయితే ఈ కథనాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్లానింగ్ అధికారులకు, సంబంధించిన అధికారికి చీవాట్లు పెట్టి సంజాయిషీ కోరినట్లు తెలిసింది.

### మీడియాకు డొంక తిరుగుడు సమాధానం

అటు ప్రభుత్వానికి జిల్లా అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న మీడియాకు సైతం ఈ అధికారి డొంక తిరుగుడు సమాధానంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. అక్రమ కట్టడాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిన స్థానంలో కూర్చొని నేటికీ అదే పురాణం పాలకుల సాకు చూపుతో తప్పించుకోవడం స్పష్టంగా కనిపిస్తుంది. ఈయన వచ్చినప్పటి నుండి ఏ అనధికారిక భవంతి వద్దకు వెళ్లి చర్యలు తీసుకున్న దాఖలు లేవని, అయితే వసూళ్లలో మాత్రం

04



## అర్హులైన ప్రతి ఒక్కరికి జులై 1నుంచి రూ.7వేలు పింఛన్ అందుతుంది

**ఉపాధి హామీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి**

**గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యంవిషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి**

**6మండలాల ఎంపీడీఓలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**అధికారులు, అనధికారులు, కార్యకర్తలతో కిటకిటలాడిన పరిటాల నివాసం**

అనంతపురం, మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి జులై 1వ తేదీ నుంచి పెండింగ్‌లో ఉన్న రూ.7వేలు పింఛన్ అందుతుందని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు అలాగే పెండింగ్ పనులపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక దృష్టి సారించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీడీఓలు, ఈ.ఓ.ఆర్.డిలతో సమావేశమయ్యారు. మండలాల వారిగా జరుగుతున్న పనుల మీద ఆరా తీశారు. కొన్ని చోట్ల పనులు ఆగిపోయిన వాటిని గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు

మిగతా 03

## ఓబులాపురంలో వ్యక్తిపై కొడవలితో దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని పుట్లూరు మండలం ఓబులాపురం గ్రామంలో రాజేంద్రబాబు అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన నాగభూషణం కొడవలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఓబులాపురం గ్రామంలో తన వ్యవసాయ పొలంలో రస్తా విషయంలో ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో తమ పొలంలో వెళ్లేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో ఒక్కసారిగా రాజేంద్ర బాబు పై నాగభూషణం కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో గాయపడిన తనని ప్రకటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించా రు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### సార్వత్రిక ఎన్నికలలో
## మీ సేవలు అద్భుతం

▸▸ మొదటి పేజీ తరువాయి

సిబ్బంది, అధికారులకు భోజనం ఏర్పాటు చేసిన డి.ఐ.జి, ఎస్పీలు. సిబ్బందికి భోజనం వడ్డించి వారితో కలసి భోంచేసిన డి.ఐ.జి, ఎస్పీలు. మున్ముందు ఇదే స్ఫూర్తి కొనసాగించి జిల్లాను ప్రశాంతంగా ఉంచడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మన లక్ష్యం అని తెలిపారు. ప్రజలతో మమేకమై మర్యాదగా వ్యవహరించడంతో పాటు పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందేలా ప్రతీ ఒక్కరూ కృషి చేద్దామని పిలుపు ఇచ్చారు. హెూదాలు మరిచి సమిష్టిగా పని చేయడమే కాకుండా పరస్పరం గౌరవించుకుందామని పోలీసు సిబ్బందిని డి.ఐ.జి, ఎస్పీలు కోరారు.

## సత్వర చర్యలు చేపట్టండి

▸▸ మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. పట్టణంలో తీవ్రంగా ఉన్న తాగునీటి ఎద్దడిని నివారించాలని, మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 21 వార్డులకు ట్యాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సరఫరా చేయాల ని రెవెన్యూ మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నిధులతో పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే నివారించాలని తెలిపారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏహసాన్ భాష సంబంధిత అధికారులతో మాట్లాడి టాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ముమ్మర చర్యలకు ఉపక్రమించారు.

## డయేరియా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపిరిండెంట్ డాక్టర్ ఎల్లోజీరావు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏ ఒక్కరు డయేరియాతో బాధపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డయేరియా నియంత్రణకు అవసరమైన జాగ్రత్తల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూపర్డెంట్ డాక్టర్ ఎల్లోజి రావ్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ సాహితి తెలిపారు. గురువారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డయేరియా పై అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశిం చారు. పిల్లలకు డయేరియా సోకకుండా అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలన్నారు. డయేరియా అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని సూచించారు. నీటి పరిశుభ్రత, నీటి కాలుష్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులపై మూత వేసేలా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకొని పిల్లలకు డయేరియా సోకకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వేడి నీళ్లు కాచి తాగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఉరవకొండ డివిజన్ మలేరియా నియంత్రణ సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల తో పాటు పలు పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. సూపర్డెంట్ డాక్టర్ ఎల్లోజీరావు ఆధ్వర్యంలో ఉధృతి అతిసార నియంత్రణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సుబ్రహ్మణ్యం, ఆరోగ్య మిత్ర గోపాల్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించండి

### గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటిం చాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామగిరి ఎగువతండా గ్రామంలో అతిసారాతో ముగ్గురు మృత్యువాతపడిన విషయం పాఠకులకు తెలిసిందే. గురువారం ఆ గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంను పరిశీలించారు. గ్రామంలో ఎక్కడా కంపచెట్లు, చెత్తాచెదారం ఉండకుండా తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. దోమలు వ్యాపించకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. అనంతరం ప్రజఈలతో సమావేశమయ్యారు. ప్రజలు తమ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరి శుభ్రతపైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అప్పుడే సీజనల్ వ్యాధులను అరికట్టడ%శీ%తో పాటు వాటి బారిన పడకుండా సంరక్షణగా ఉండవచ్చునన్నారు. పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఏయే పధా ర్థాలు అందజేస్తున్నారని ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంను సందర్శించి చిన్నారు లతో ముచ్చటించారు. గ్రామంలో రైతులు తమ సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకు వచ్చారు. పొలాల రస్తా విషయంపై ఉన్న వివాదంను తెలియజేయగా వెంటనే ఆ సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని వీఆర్వో రామాంజనేయులుకు సూచించారు. ఈఓఆర్డీ శశికళ, పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి గ్రామం లో వీధులన్నింటినీ శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. రాత్రి దోమలను నివారించేందుకు ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖరా నాయక్, ఐసీడీఎస్ సీడీపీఓ ఢిల్లీశ్వరి, ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్, డాక్టర్ ఉదయార్క్, ఆరోగ్య, రెవెన్యూ, పంచాయతీ రాజ్శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జులై 6న లైటింగ్ డెకరేషన్, పూల అలంకరణ హక్కులకు వేలం..

### ఆలయ ఈవో రమేష్ బాబు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ దేవాదాయ శాఖ పరిధిలోని మొదటి రోడ్డు శివాలయం అభివృద్ధిలో భాగంగా లైటింగ్ డెకరేషన్, పూల అలంకరణ తదితర వాటిపై హక్కుల కోసం జులై 6న ఆలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓ సాకే రమేష్ బాబు తెలిపారు. నగరంలోని మొదటి రోడ్డు కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయం ప్రాంగణంలోని మల్టి ఫంక్షన్ హాలు, కల్యాణ మండపంతో పాటు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు సప్లయర్స్ సామాను బాడుగకు ఇచ్చేందుకు ఉదయం 10:30 గంటలకు వేలం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు మరిన్ని వివరా లకు అధికారులను సంప్రదించాలని కోరారు.

## ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సిద్ధ నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసిగా జనసేన నాయకులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ అనంతపురం జోనల్ మేనేజర్ ను గురువారం ఆయన కార్యాలయంలో జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు బలిజ కుల పెద్దలు పేరూరు శ్రీనివాసులు, వెన్నెల కృష్ణ, బండమీద పల్లి గోపాల్, జనసేన నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, వీర మహిళ పేరూరు మహాలక్ష్మి, రిటైర్డ్ బిసి వెల్ఫేర్ అధికారి రామాంజనేయులు తదితరులు జోనల్ మేనేజర్ చింత నాగార్జునను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## దోనిముక్కల రోడ్డు ఏరియాలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులకు వినతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులైన గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ దోనిముక్కల రోడ్డు మరియు కసాపురం రోడ్డులోని ప్రభుత్వం పేదలకు కేటాయించిన స్థలాలలో లబ్ధిదారుల పేర్లను, మార్పులు చేర్పులు చేసి అక్రమాలకు పాల్పడుతున్న వారు ఖాళీగా ఉన్న వాటిని కబ్జా చేయడానికి ఎవరైనా ఎమ్మెల్యే పేరు కానీ, పార్టీ నాయకుల పేరు గాని వాడినచో కఠిన చర్యలు తీసుకోవాలని, నిజమైన పేదలకు ఇంటి పట్టాలు అందాలని, గుంతకల్లు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ కు, ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు, మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ ఇంజనీర్ కు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం ఆదేశాల మేరకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, వాల్మీకి సాధికారత కమిటీ జిల్లా కార్యదర్శి తలారి మస్తానప్ప, మహిళా నాయకురాలు బండి లక్ష్మీదేవి, రామరాజు యాదవ్, కేఎల్ శ్రీనివాసులు, కేవీ వినోద్ కుమార్, నబి రసూల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సహకారంతో ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్ ప్రారంభం



శెట్టూరు, మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు కోచింగ్ విషయంలో రాజీ పడవద్దని, వ్యక్తిగత సిబ్బందికి ఎమ్మెల్యే అమినిలేని సురేంద్ర బాబు తెలిపారు. నేటి నుండి మెగా డిఎస్సీ కోచింగ్ కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయినట్లు, సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు 9143535535, 9143545545. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సహకారంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంతో పాటు పక్క ప్రాంతాలు రాయదుర్గం, ఉరవకొండ నిరుద్యోగులకు సువర్ణ అవకాశం కల్పించారు. రాష్ట్రములో ఎక్కడలేని విధంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నిరుద్యోగులకు కోచింగ్ అవకాశం కల్పించారు. నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్న కోచింగ్ కోచింగ్ సెంటర్ కోసం మార్కెట్ యార్డులో ఉన్న గోదామును పరిశీలించారు సిబ్బంది. కనీస సౌకర్యాలు అయినా విద్యుత్, నీరు, ఫ్యాన్లు, వాష్ రూమ్స్ యుద్ధ ప్రతిపదికన ఏర్పాట్లు చేయాలని వ్యక్తిగత సిబ్బందికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలు చేశారు. కోచింగ్ పై విధి విధానాలు ఏర్పాట్లు చేస్తున్న నిపుణుల కమిటీ, తరగతుల నిర్వహణ పై రోజు వారి, వారంతపు పరీక్ష గ్రాండ్ టెస్టులు (ఓఎంఆర్ షీట్స్) ద్వారా, అటెండెన్స్ ద్వారా వ్యక్తిగత పరిరక్షణ, ప్రతి ఒక్క విభాగానికి కమిటీల విభజన పరిరక్షణ చేయాలన్నారు.

## బలవంతంగా దినసరి సుంకం వసూళ్లు




గుత్తి, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో రోడ్డు ఇరువైపుల చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహిస్తు కడుపు నింపుకుంటున్న చిరు వ్యాపారస్థులతో బలవంతంగా దినసరి సుంకం వసూళ్లు చేస్తున్నట్లు వ్యాపారస్థులు వాపోతున్నారు. గత మూడు రోజులు క్రితం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ పట్టణంలో పర్యటించి రోడ్డు ప్రక్కల వ్యాపారం నిర్వహిస్తున్న చిరు వ్యాపారులు దినసరి సుంకం ఎవరు అడిగిన కట్టనవసరం లేదన్నారు. అయితే దినసరి సుంకం నిర్వహకులు చిరు వ్యాపారులకు లేనిపోని మాటలు చెప్పి సుంకం వసూళ్లు చేస్తున్నట్లు వ్యాపారులు అరోపిస్తున్నారు. వ్యాపారులు జరిగేదే కష్టంగా ఉన్న పరిస్థితిలో దిన సరి సుంకం చెల్లించడం భారంగా మారిందన్నారు.

## ప్రభుత్వ లేఔట్లలో ఆక్రమిస్తున్న స్థలాల పై
# చర్యలు తీసుకోండి..



కూడేరు మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం ద్వారా పేదలకు కేటాయించిన కూడేరు రెండు కాలనీ లేఔట్లలో మిగిలి ఉన్న ఇంటి స్థలాలు అక్రమనకు గురి అవుతున్నట్లు గురువారం రెవెన్యూ అధికారులకు టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వే నంబర్ 570, 574 సర్వే నంబర్లలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలు ,ఆన్లైన్ ద్వారా పంపిణీ చేసిన పట్టాలు మినహా ఇంకా ఖాళీగా మిగిలి ఉన్న ఇంటి స్థలాలను ఎవరు ఆక్రమించుకోకుండా చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు జయ ప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య, నారాయణస్వామి, అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో కూడేరు స్థానిక సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య, బోయి నారాయణస్వామి, వెంకటేష్ యాదవ్,మద్దినేని ఎర్రి స్వామి, రామకృష్ణ నాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ నాగరాజు, గెండి రామాంజనేయులు,ఎడమల ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముష్టూరులో ప్రత్యేక వైద్య శిబిరం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్న ముష్టూర్ లో వాంతులు, విరోచనాలతో ఒకరు మృతి చెందడంతో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమయ్యారు. గురువారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డయేరియా వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ మనోజ్ఞ పర్యవేక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిని మూడు బృందాలుగా విభజించి, గ్రామంలో ఇంటింటా అతిసార కేసుల వివరాలను సేకరించారు. కేవలం ఒక వ్యక్తి ప్రతిసారతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. బాధితురాలుకి ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేశారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసి అతిసార ఉధృతి నివారణకు అనుసరించాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. తాగునీటిని కాచి చల్లారిన అనంతరం తాగాలని సూచించారు. అప్పుడే తయారైన వేడి ఆహార పదార్థాలను భుజించాలని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని గ్రామస్తులకు దిశా నిర్దేశం చేశారు. పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ అందుబాటులో ఉన్న తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆరోగ్య సహాయకులు నిమ్మల వెంకటేష్, రాఘవేంద్ర, సి హెచ్ ఓ లు హిమబిందు, భవాని, భారతి, ఏఎన్ఎం లు హేమలత, చాముండేశ్వరి, కోమల, అనూష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుందుర్పి బీజేపీ నేతకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండల బీజేపీ నాయకుడు సజ్జల వెంకటేష్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఫోన్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కుందుర్పి మండల బిజెపి అధ్యక్షులు పనిచేస్తున్న సజ్జల వెంకటేష్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ధర్మవరం ఎమ్మెల్యే, ప్రస్తుతఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్యతకుమార్ యాదవ్ కు రాజకీయ శిష్యుడు. మొన్నజరిగిన శాసనసభ ఎన్నికల్లో తనగురువు సత్య కుమార్ గెలుపు కోసం ధర్మవరంలో ముమ్మురంగా ప్రచారం చేసిన వెంకటేష్ ను గుర్తించిన మంత్రి గురువారం వెంకటేష్ జన్మదిన సందర్భంగా తనప్రియ శిష్యుడు వెంకటేష్ కు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు జేశారు.

## సికిల్ సెల్ వ్యాధి
# నిర్మూలన జరిగేలా కృషి చేయాలి
### రాష్ట్రీయ బాల శ్వాస్తియ కార్యక్రమం జిల్లా మేనేజర్ రజిత



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తరచు గిరిజన ప్రాంతాల్లో వారసత్వంగా సోకే సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్ష, సికిల్ సెల్ వ్యాధి పరీక్షలు తరచూ చేపట్టాలని, 2047 నాటికి సికిల్ సెల్ వ్యాధి నిర్మూలన భారతదేశ వ్యాప్తంగా జరిగేలా తమ వంతు కృషి చేయాలని రాష్ట్రీయ బాల శ్వాస్తియ కార్యక్రమం జిల్లా మేనేజర్ రజిత తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గిరిజన గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ బాబు ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిపట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన చేయాలన్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా రజిత పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0..40 ఏళ్ల మధ్య వయసున్న 7 కోట్ల మందికి అవగాహన కల్పించడం, సార్వత్రిక నిర్ధారణ పరీక్షల అనంతరం కౌన్సిలింగ్ నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. రక్త కణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు లాంటివి సికిల్ సెల్ వ్యాధి లక్షణాలుగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి చిన్న జబ్బు వచ్చినా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, ఎం పి హెచ్ ఈవో గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ జులై 1నుంచి
# రూ.7వేలు పింఛన్ అందుతుంది

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయాలని ఆదేశించారు. పంపిణీలో మొదటి రోజు 3మండలాల్లో, రెండవ రోజు మూడు మండలాల్లో తానే స్వయంగా పాల్గొంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సచివాలయాల నిర్వహణ ఎలా ఉందన్నది ఆరా తీశారు. వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ నీరు వర్షపునీరు ఎక్కడ అంటే అక్కడ నిలువ ఉంటుందని దీనిపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గ్రామాల్లో జ్వరాలు వంటివి ప్రభలే అవకాశం ఉందని... దీనిపై ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కారం, పైప్ లైన్లు లీకేజీలు అరికట్టడం వంటి వాటి మీద దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ బిల్లులు మంజూరులో జాప్యం లేకుండా చూడాలని.. అవకతవకలు లేకుండా చూడాలన్నారు. స్థానికంగా లేని వారి పేరుపై జాబ్ కార్డులు తయారుచేసి ఉపాధి బిల్లులు మంజూరులో భారీ అక్రమాలు జరిగాయని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. పండ్ల తోటలు మొక్కలు పెట్టకపోయినా, లేని చెట్లను ఉన్నట్లు చూపి బిల్లులు మంజూరు చేస్తున్నారని వాటిని వెంటనే ఆపాలన్నారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో ఓడిపోయిన, విత్ డ్రా చేసుకున్న వారి డిపాజిట్స్ వెనక్కు ఇవ్వలేదని... ఆ డబ్బు తిరిగి చెల్లించాలని సూచించారు. అలాగే ప్రధాన్యత వారిగా తక్షణం చేపట్టాల్సిన పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేయాలని.. అన్ని శాఖలకు నివేదికలు పంపిద్దామని సూచించారు. మరోవైపు ఉమ్మడి జిల్లా హౌసింగ్, పోలీస్, విద్యుత్, ఉద్యానశాఖల అధికారులు పరిటాల సునీతతో సమావేశమయ్యారు . ఉదయం నుంచి సాయంత్రం అధికారులు, అనధికారులు కనిపించారు. ప్రతి ఒక్కరూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు కార్యకర్తల సందడి రాత్రి వరకు కొనసాగింది. పెద్ద ఎత్తున పూల హారాలు, శాలువాలు తీసుకొచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సునీత ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.



పాఠశాల అపరిశుభ్రతపై ప్రిన్సిపల్‌ను మందలిస్తున్న దృశ్యం



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న గుమ్మనూరు నారాయణ

## విద్యార్థులంటే
# నిర్లక్ష్యమా..?
### గురుకుల పాఠశాలను సందర్శించిన గుమ్మనూరు నారాయణ
### అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శ
### ప్రిన్సిపాల్, ఏజెన్సీ పై మండిపడ్డ ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ

గుత్తి, మేజర్ న్యూస్ : గత రెండు రోజుల క్రితం రజాపురం గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులను గుంతకల్లు నియోజక వర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ గురువారం పరామర్శించారు. అనంతరం గురుకుల పాఠశాలను సందర్శించి, అవరణలోని అపరిశుభ్రమైన పరిసరాలను వంటగది డైనింగ్ హాల్ హస్టల్లోను అయన పరిశీలించారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం పాఠశాల పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్లే విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని ప్రిన్సిపాల్ ఉషారాణి, ఏజెన్సీ హనుమంతురావు పై మండిపడ్డారు. ఉపాద్యాయులు ఏజెన్సీ పరివేక్షణ లేకపోవడం అపరిశుభ్రమైన పరిసరాలతోనే విద్యార్థులు వాంతులు, విరోచనలకు గురవుతున్నా రన్నారు. పేద విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం లక్షలు రూపాయలు వ్యయం చేస్తున్న మీరు నిర్లక్ష్యం చేసి విద్యార్థులు ప్రాణాలతో చేలగాటం అడుతున్నారని అయన వారి పై ధ్వజమెత్తారు. విద్యార్థులు తల్లిదండ్రులు నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలో పంపితే లక్షలు జీతాలు తీసుకుని విద్యార్థులపై కనీస బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారన్నారు. వీటితో పాటు పాఠశాల మౌళిక వసతులపై విద్యార్థులతో అయన అరాతీశారు. పాఠశాలలో ఏదైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు పునరావతం అయితే చర్యల తప్పవని హెచ్చరించారు.

### చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు :

క్రమశిక్షణతో చదువుకుంటే విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం రజాపురం గురుకుల పాఠశాలలలో విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదవి తల్లిదండ్రులు అశయాలను నేరవేర్చే బాద్యత విద్యార్థులదేనన్నారు. గురుకుల పాఠశాల చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి ఉత్తీర్ణత సాదించిన వారికి రూ.50000లు, పాఠశాల మొదటి ఉత్తీర్ణతకు రూ.15000లు, రెండవ ఉత్తీర్ణతకు యంకే చౌదరి రూ.10000లు మూడవ ఉత్తీర్ణత కు చెరుకూరి లక్షన్ రూ.5000లు బహుమతులు ఇస్తామన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు బ్రేడ్ పండ్లు అందజేశారు.

అనంతరం విద్యార్థులతో కలసి అయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వరి రామాదేవి, టీడీపీ నాయకులు యంకే చౌదరి, లక్షణ్, శ్రీనివాసులు, రాజ, లింగమయ్య, రమేశ్, యంపీటిసి నారాయణ స్వామితో పాట టీడీపీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేటెడ్ పోస్టుల్లో వడ్డెర్లకు
# న్యాయం చేస్తాం...

### హామీ ఇచ్చిన మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : సార్వత్రిక ఎన్నికల్లో వడ్డెర్లకు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కేటాయిస్తామని హామీనిచ్చినప్పటికీ.. అనివార్య కారణాలతో న్యాయం చేయలేకపోయామని, నామినేటెడ్ పదవుల్లో మాత్రం తప్పకుండా వడ్డెర్లకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేస్తామని మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలు హామీనిచ్చినట్లు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ తెలిపారు. గురువారం దళవాయి వెంకటనారాయణ తోపాటు అనంతపురం పార్లమెంట్ అంగన్‌వాడీ అధ్యక్షురాలు దళవాయి రమాదేవి, వడ్డెర సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉత్తన్న, వడ్డెర నాయకులు గంగులప్ప, గంగరాజు తదితరులు మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు వారి వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీనిచ్చారని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లో తమను పిలిపించుకుని అనివార్య కారణాల వల్ల ఇవ్వలేకపోతున్నామని, నామినేటెడ్ పదవుల్లో తప్పక అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారనే విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంతో.. మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలు కూడా నామినేటెడ్ పదవుల్లో వడ్డెర్లకు సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చినట్లు దళవాయి వెంకటనారాయణ మీడియాకు తెలిపారు.

## రామోజీరావు ఒక శిఖరం...
# దాన్ని ఎవరూ అందుకోలేరు!

### రాష్ట్ర ప్రజల కోసం అనునిత్యం తపించిన వ్యక్తి రామోజీరావు

### రామోజీరావు సంస్మరణ సభలో పాల్గొన్న దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు ఒక శిఖరం లాంటి వారని.. ఆ శిఖరాన్ని ఎవరు అందుకోలేరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విజయవాడలోని అనుమోలు గార్డెన్స్ లో జరిగిన స్వర్గీయ రామోజీ రావు సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని ఆయన మొదటి నుంచి పరితపించేవారన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిలువరించేందుకు ఆయన చివరి వరకు పోరాటం చేశారన్నారు. ఒక దుష్ట ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. ఒక విలువలతో కూడిన వ్యాపార సంస్థలను స్థాపించి, నిజం, నిజాయితీ వైపు నిలబడ్డారన్నారు. అలాంటి వ్యక్తి మళ్లీ పుట్టబోరని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.



# జేఎన్టీయూ బీటెక్ ఫలితాలు విడుదల...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో మే - 2024 లో నిర్వహించిన బి.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20), బి.టెక్ మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు ఫలితాలు 27 వ తేదిన విడుదల చేశామని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులు వారి పరీక్ష ఫలితాల కోసం కళాశాల అకాడిమిక్ సెక్షన్ ను సంప్రదించాలని ప్రినిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, డిప్యూటి కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్స్ డాక్టర్ డి. విష్ణు వర్ధన్, డాక్టర్ డి. లలిత కుమారి, హెచ్వోడీలు డాక్టర్ కళ్యాణి రాధ, డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి, డాక్టర్ జి. మమత, అజిత పాల్గొన్నారు.

# హా..హా..హా.. సిటీ!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అక్రమ ఆస్తులు, అడ్డదిడ్డపు పనులతో అడ్డంగా దొరికితే కటకటాలు తప్పవని తెలిసి కూడా ఆ బిల్డర్స్ మాయలో పడి జీఎస్టీ, ఆదాయ పన్ను శాఖలకు రూ.కోట్లలోనే పంగనామం పెడుతున్నారు. ఈ మొత్తం తెరచాటు వ్యవహారంలో అహుడా చైర్మన్ మహాలక్ష్మి కీలకంగా వ్యవహరించారని సమాచారం. వీరు వేసిన వలలో ఎందరో జిల్లా ప్రముఖులు చిక్కుకున్నారని తెలిసింది. వీరిలో పోలీస్ అధికారులు, ప్రముఖ లాయర్లు, డాక్టర్లు, పలువురు రాజకీయ పార్టీల నేతలు ఇలా ఎంతోమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళకు గంతలు కట్టి రూ. వందల కోట్లలో నల్లధనాన్ని ఆ వెంచర్ లో దాచి ఉంచారనీ ఇదివరకే 'మేజర్ న్యూస్' ఆధారాలతో కూడిన ఓ రెండు ప్రత్యేక కథనాలతో పాఠకులకు వివరించాము. 'మేజర్ న్యూస్' కు అందిన మరింత సమాచారంతో మరో కథనాన్ని ఇలా పక్కా ఆధారాలతో








**రాంబో నారాయణకు సంబంధించిన సేల్ డీడ్ పత్రాలు**

### నేటికీ వీడని నేతల జపం!!

ఆ గ్లోబ్ వెంచర్ వారికి ఆపద అని తెలిస్తే వైసీపీ, టిడిపి అనే పార్టీలకు సంబంధం లేకుండా 2019లో వైసిపికి చెందిన ఆ ప్రాంతపు ప్రజా ప్రతినిధిని, మాజీ ఎమ్మెల్యేను వాడేసుకుని ఆయనకు రూ.9.50 కోట్లు ఇచ్చినట్లుగా ప్రచారం జరిగింది. 2024 లో ప్రభుత్వం మారిపోవడంతో ఈసారి ఏకంగా వారు మాకు అండగా ఉన్నారు అనేలా తెదేపా అధినేత, యువనేతలతో ఫోటోలు దిగి ఓ దిన పత్రికకు ( అత్యధిక సర్కులేషన్ తమది అని చెప్పుకునే ) రూ.లక్షల్లో ప్రకటనలు ఇచ్చారు. నేటికీ అందరిని మాయ చేస్తూ నేతల జపం చేస్తున్నారు ఈ గ్లోబ్ వెంచర్ ముఖ్యులు.



### నల్లధనం వ్యవహారంలో...

అహుడా కు "లక్ష్మి" కటాక్షమే అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. అదో తప్పుడు వెంచర్ అని తెలుసు, అందులో పలువురు ప్రముఖులు నల్లధనం దాస్తున్నారని తెలుసు, అహుడా నిబంధనలకు విరుద్ధంగా అధికారులపై ఒత్తిడి పెంచి కొన్నింటికి అనుమతి ఇచ్చి ఇచ్చినట్లు వ్యవహరించి, ఆఖరికి అక్కడి పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి పై మొత్తం తోసేస్తున్నారు. ఈ నల్లధనం హా.. సిటీ వెంచర్లో తాము నిమిత్తమాత్రులమేననీ మొత్తం పంచాయతీ కార్యదర్శిని భారీగా మొత్తాలు తీసుకొని ఇష్టం వచ్చినట్లు అనుమతులు మంజూరు చేశారని చెప్పేస్తున్నారు. అయితే 'మేజర్ న్యూస్'కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మొత్తం మహాలక్ష్మి నే ఆ గ్లోబ్ వారితో కలిసి పలువురు అధికారులను అటువైపు వెళ్ళకుండా కాసులు, కాంత, కాస్ట్లీ లిక్కర్, విదేశీ పర్యటనలతో అన్ని సరి చేశారని తెలిసింది.

### పాపపు భూ"పనిలో పాలుపంచుకున్న ఓ సబ్ రిజిస్ట్రార్

పలు బ్యాంకుల్లోను మాయ చేసి రుణాలు! కక్కలపల్లి రూరల్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 248 -1బి, 248-1సీ, 248-1డి, 248-2, 248- 3 ఎ, 248-3 బి, 248 -3సి, 248-4, 249- 2ఎ, 249- 2బి, 249-3ఎ, 249-3బి, 249- 4, 249-5 బి, 249-6, 249- 7, 250-2, 250- 3, 252-4ఎ,4బి, 252 ,5ఎ లలో ప్లాట్లకు సంబంధించి పంచాయతీ నుండి ఒక్కొక్క ప్లాటుకు అనుమతులు మంజూరు పొందినట్లు కనపరిచారు. ఈ అడ్డదిడ్డంగా ఉన్న భూమికి సంబంధించిన అడంగల్ సబ్ డివిజన్‌లోనే ఎంతో కిరికిరి ఉంటే ఇక రిజిస్ట్రేషన్ విషయానికి వస్తే లెక్కలేనన్ని తప్పిదాలతో అడ్డంగా దొరికిపోతారు. ఈ అడ్డదిడ్డపు రిజిస్ట్రేషన్లు అడ్డంపెట్టి పలు బ్యాంకుల్లో భారీగా రుణాలు పొందినట్లు తెలిసింది. ఇందులో కీలకంగా ఒక సబ్ రిజిస్టర్, పంచాయతీ కార్యదర్శి వారికి లేరట ఎవరూ సరిసాటి అన్నట్లుగా అక్రమాస్తులు సంపాదించుకునే వారికి సహాయం చేశారు. అది కూడా ప్రభుత్వ నియమ నిబంధనలను కాసింత సరిచేసి అని తెలిసింది.

### వారంతా ప్రముఖులు.. వారనుకుంటే పెద్దబాబే దిగి వస్తాడు.

మీరు చెప్పే వెంచర్ అందరికీ తెలిసినదే అందులో రూ.100 కోట్లకు పైగా నల్లధనం ఉన్నది వాస్తవమే. అయితే ఎవరూ ఏమీ చేయలేరు. ఎవరెవరికి ఏమేమి ఇవ్వాలో అన్ని అందించాము. అందుకే అక్రమమైనా సక్రమంగానే మా అందరికీ కనిపిస్తుంది. మేం ఇచ్చే గిఫ్ట్ లకు చిన్న బాబు ఏమి, అనుకోవాలే గాని పెద్ద బాబునే బుట్టలో వేసుకుంటాము. మీరే చూశారు కదా ఓ దినపత్రిక కు రూ.లక్షల్లో ఇచ్చిన ప్రకటనలు అంటూ 'మేజర్ న్యూస్' కి డొంక తిరుగుడు సమాధానం ఇస్తున్నారు ఆ వెంచర్ నిర్వాహకులు.

### ప్రముఖ న్యాయవాదులకు మిస్ గైడ్

బ్యాంకులో రుణం పొందాలంటే లాయర్ ఒపీనియన్ కచ్చితంగా ఉండాలి. అప్పుడే బ్యాంకులో రుణం పొందే అవకాశం ఉంటుంది. అయితే ఈ వెంచర్ దారులు అనంతపురం నగరంలో అత్యంత పేరుగాంచిన సివిల్ లాయర్ ను చేర్చుకొని ఆయనకు అసలు విషయాలు దాచి ఆయన ద్వారానే లీగల్ ఒపీనియన్ పొంది కొన్ని బ్యాంకుల్లో రుణాలు పొందినట్లు తెలిసింది. అంతే కాదు సుమీ తాము లీగల్ ఒపీనియన్ పొందినది ఫలానా ప్రముఖ న్యాయవాది అన్నట్లుగా అందరి వద్ద ప్రచారం కూడా చేసి ఈ వెంచర్ లోకి మరింత నల్లధనాన్ని ఆహ్వానించినట్లు తెలిసింది. అయ్యో ఇప్పి కుటుంబం ప్లాట్ నెంబర్ 681, 682, 683,684, 685, 699, 701, 702,703 ఇప్పి పెద్ద నరసప్ప, ఇప్పి నాగప్ప, ఇప్పి లక్ష్మన్న, ఇప్పి లక్ష్మయ్య, ఇప్పి నరసప్ప, ఇప్పి నాగరాజు లను సైతం వెంచర్ కు సంబంధించిన అసలు విషయాలు దాచి వారిని సైతం అడకత్తెరలో పడేస్తున్నారు అని తెలిసింది. అటో ఇటో ఐయి ఎవరైనా నిజాయితీ అధికారికి మాత్రం ఈ ఆధారాలు దొరికితే అందరితో పాటు వీరు కూడా ఈ నల్లధనం ప్రవాహంలో కటకటాల పాలు కాక తప్పదని పలువురు ప్రముఖులు హెచ్చరిస్తున్నారు.

# డీ "ఛీ" పీ!!

▸▸ మొదటి పేజీ తరువాయి



ఓ మధ్యవర్తి ద్వారా అన్ని మామూళ్ల పనులు చక్క పెడుతున్నారని తెలిసింది. 'మేజర్ న్యూస్' నేటి దినపత్రిక సూర్య లో గతంలో ప్రచురించిన రెండు కథనాలను కూడా మళ్లీ గుర్తు చేస్తున్నాం.ఇదే కాదు ఈయన నగరపాలక ప్లానింగ్ విభాగంలో బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి కూడా అధికారులను పాలకులను సైతం తప్పు దోవ పట్టిస్తూ ఉండడం విశేషం. గతంలో జరిగిన ఓ కౌన్సిల్ సమావేశంలో బస్టాండ్ సమీపంలోని సెంట్రల్ పార్క్ స్థలాన్ని సర్వే చేసినట్లుగా తప్పుడు జిరాక్స్ పేపర్ ను చూపి ఇదే సర్వే రిపోర్ట్ అన్నట్లు కౌన్సిల్లోని కార్పొరేటర్లను కూడా మోసం చేసే ప్రయత్నం చేశాడు. ఆ కౌన్సిల్లోనే ఈ డీసీపీపై దుమ్ము దుమారం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే నగరపాలక కార్యాలయం చుట్టూనే విచ్చలవిడిగా అనధికారిక కట్టడాలు కనిపిస్తున్నాయి.



**హౌసింగ్ బోర్డ్ హెూటల్ పసుపుల నివాసం పక్కన పార్కింగ్ ప్లేస్ లో షాపు రూములు... గతంలో ఓ రెండు సార్లు కాసుల కోసం పాక్షిక తొలగింపులు... నేడు పాలకుల ఒత్తిళ్ళంటూ సాకులు**



**ఇండోర్ స్టేడియం వద్ద అనుమతి ఒకలా నిర్మాణం మరోలా**

# విద్యా నాణ్యతను పరిశీలించిన నాక్ బృందం



**తాడిపత్రి మేజర్ న్యూస్** :తాడిపత్రి పట్టణంలోని ఆటో నగర్ నందు ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నాక్ అక్రిడియేషన్ కోరకు గురువారం ఐ.ఐ.క్యు.ఏ సబ్మిట్ చేయడం జరిగింది. త్వరలో నేషనల్ అసెస్మెంట్ అక్రిడియేషన్ కౌన్సిల్ బృందము ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పర్యటించి రికార్డులను, కళాశాల కార్యక్రమాలను మరియు విద్యా నాణ్యతను పరిశీలించి నాక్ బృందము అత్యుత్తమ గ్రేడ్ ను కేటాయించనున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## కదిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలి

### - మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం
### - వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి



కదిరి, మేజర్ న్యూస్: గడిచిన ఎన్నికల్లో రాష్ట్రంలోనూ దేశంలో నూ ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చిందని ఆ ప్రభుత్వాలకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణం లోని ఆయన కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం వల్ల కదిరి నియోజకవర్గాన్ని ప్రజాప్రతినిది అభివృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నా యన్నారు. ప్రతిపక్షా లపై కక్షాలు పెంచుకో కుండా కదిరి అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నట్లు పేర్కొ న్నారు. కదిరిలో వైద్య సౌకర్యాలు అందించడం కోసం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజుల వసూళ్లు చేస్తూ తల్లిదండ్రులు ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని చెరువులకు నీటిని నింపి , ప్రజలకు తాగునీరు అందించా లని, అలాగే బీడీ కార్మి కులకు వసతులు మెరుగుపరచడం తో పాటు పాటు వలసలు నివారించేలా ఉపాధి కల్పించాలని కోరారు. పట్టణంలోని శ్రీమద్ కదిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, యోగివేమన ఆలయం కలుపుకొని లేపాక్షి పుట్టపర్తి లని కలిపి టూరిస్ట్ అవ్వగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసిపి నాయకులు వెంకటరామిరెడ్డి, కృష్ణా నాయక్ పాల్గొన్నారు

## మరమ్మతులు చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : దేమకేతేపల్లి గ్రామ పంచాయతీ లోని ఓబుళాపురం గ్రామంలో శిథిలావస్థలో వున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని బెంగళూరు నగరానికి చెందిన పుష్పాంజలి రెడ్డి తన స్వంత నిధులు వెచ్చించి మరమ్మతులు చేయించగా గురువారం సర్పంచ్ ఈడిగ తిరుమలేశ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, వార్డు సభ్యురాలు జయమ్మ, పాఠశాల కమిటీ ఛైర్మన్ హేమలత, గ్రామ పెద్దలు శంకరప్ప, నరసింహప్పలతో పాటు విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సిండికేట్ నగర్‌లో ఉచిత తాగునీటి ప్లాంట్ ప్రారంభం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి పంచాయితీ పరిధిలోని సిండికేట్ నగర్‌లో ఉచిత తాగునీటి వాటర్‌ప్లాంట్‌ను టిడిపి నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా సురక్షితమైన తాగునీరును అందించేందుకు కోసం వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందని నాయకులు తెలిపారు. గ్రామ ప్రజలు వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, రూరల్ మండలం క్లస్టర్ పామరాయి రఘు, రూరల్ కన్వీనర్ జింక సూర్యనారాయణ,ఎంపీటీసీ కృష్ణారెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెల మంజునాథ్, రాప్తాడు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు బిల్లా నాగరాజు, టీఎన్ఎస్ఎఫ్ రూరల్ అధ్యక్షుడు బుల్లెట్ రఫీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పుత్తాఏరిస్వామి,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సిండికేట్‌నగర్‌లో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

# అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలి

### - అన్నా క్యాంటీన్లను సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లాలోని నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అన్నా క్యాంటీన్లు, అభివృద్ధి పనులు, మొక్కల పెంపకం తదితర అంశాలపై ఆర్డీఎంఏ, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ పని అప్పజెప్పినా అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని, రాష్ట్రంలో జిల్లాను ముందంజలో నిలపాలని ఆదేశించారు. అన్నా క్యాంటీన్లకు సంబంధించి జిల్లాలో 9 అన్నా క్యాంటీన్లు మంజూరు కాగా, ఆరు నిర్మాణం పూర్తి చేసుకోగా, ఒకటి పామిడిలో ఉందని, రెండు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని అధికారులు తెలపగా, వెంటనే పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలలో ఉన్న క్యాంటీన్లకు అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలని, వాటిల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇందుకు వందరోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. హరిత అనంతలో భాగంగా మున్సిపాలిటీలలో మొక్కల పెంపకం మొదలుపెట్టాలని, ఇందుకోసం కార్యచరణ



ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటి ముందుగా చెట్టు ఉండాలని, నిబంధనల ప్రకారం మొక్కల పెంపకం చేపట్టాలని, అవసరమైన మొక్కలను సిద్ధం చేసుకోవాలని, మొక్కలు నాటిన తర్వాత దత్తత తీసుకున్న ప్రతి ఒక్కరి చేత మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేపించాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస సర్కిల్లో అన్నా క్యాంటీన్ ని తనిఖీ చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్డి పీవీఎస్ఎన్ మూర్తి, మున్సిపల్ కమిషనర్లు కిషోర్, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, నరసారెడ్డి, రామ్మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు.

## 29న ఉచిత కంటి వైద్య శిబిరం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట మా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ వద్ద ఈనెల 29న అల్ట్రా విజన్ ఐ కేర్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందు లు అందించడం అవసరమైన వారికి ఉచితంగానే కంటి ఆపరేషన్లు సైతం చేయడం జరుగుతుం దని అవకాశాన్ని కంటి చూపు తక్కువ ఉన్నవారు సద్వినిగం చేసుకోవాలని సూచించారు.

## అక్షరాభ్యాసానికి తొలిమెట్టు అంగన్వాడి సెంటర్లే..

### - సిడిపిఓ రెడ్డి రమణమ్మ



లేపాక్షి మేజర్ న్యూస్:-పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి విద్యార్థి, విద్యార్థిని విద్యాభివృద్ధిలో రాణించాలంటే అందుకు అంగన్వాడి సెంటర్ తొలి మెట్టు అవుతుందని సిడిపిఓ రెడ్డి రమణమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల పరిధిలోని కల్లూరు,నాయన పల్లి గ్రామ పంచాయతీల లో గురువారం నాడు అంగన్వాడి సెంటర్లలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ( గ్రాడ్యుయేషన్ డే) ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెడ్డి రమణమ్మ అంగన్వాడి సెంటర్లో ప్రవేశం గావించిన బాల బాలికలకు పలకలపై అక్షరాభ్యాసం ప్రారంభించారు. బడి ఈడు గల పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పంపించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సిడిపిఓ సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో క్రమశిక్షణ, విద్యాబుద్ధుల తోపాటు పౌష్టికాహారం అందించి పిల్లల అభివృద్ధి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మహమ్మద్ రఫిక్ , ఉపాధ్యాయుడు శ్రీనివాసులు సూపర్వైజర్ శ్రీలక్ష్మి, మహిళ పోలీస్ జ్యోతి, అంగన్వాడి వర్కర్లు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పించాలి

### - టిడిపి పట్టణ అధ్యక్షులు మనోహర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో చదువు కుంటున్న విద్యార్థినీ లకు నాణ్యమైన విద్య, భోజనం, వస్తువులు కల్పించాలని తెలు గుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనోహర్ వసతి గృహ నిర్వాహ కులకు కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చి న విద్యార్థులు వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తు న్నారని, తల్లిదండ్రు లను మరిపించేలా వసతి గృహ నిర్వాహ కులు విధులు నిర్వ హించాలన్నారు. విద్యార్థులకు ప్రభు త్వం అందించే అన్ని సౌకర్యాలు సకాలంలో అందించాలన్నారు. వారి విద్యాభివృద్ధి కోసం తమ వంతు సాయం అందిస్తామని తెలిపారు. అనంతరం వసతి గృహంలోని వసతులను సౌకర్యా లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు గురు వారం ఖల్సా దాబా నిర్వాహకుడు తేజేంద్రనాథ్సింగ్ రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు వితరణ చేశారు. గురువారం తన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశా లల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు తనవంతు సాయంగా ప్యాడ్లు, పెన్నులు పం పిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ వితరణపై విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్కుమార్, భోద నా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబుకు ఎమ్మార్పీఎస్ నాయకుల సన్మానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబును గురువారం ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ ,అనుబంధ సంఘాల నాయకులు పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వారు పూలమాలలు వేసి శాలుశా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఎమ్మెల్యేతో పలు సమస్యలపై చర్చించారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసీ శీను, ఎంఎస్పీ సీనియర్ నాయకులు బైరస ముద్రం నాగరాజు, కళ్యాణదుర్గం తాలుకా అధ్యక్షులు కట్ల వెంకటేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ కళ్యాణదుర్గం నియోజకవర్గ నాయకులు రఘు, నారాయణ, పవన్, పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు అండగా మంత్రి సత్యకుమార్

**-ముస్లిం పిల్లల విద్యకు ఆసరా**





**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఓ పేద ముస్లిం కుటుంబంలోని చిన్నారుల విద్య కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ అండగా నిలిచారు. పట్టణంలోని 23వ వార్డుకు చెందిన అయూబ్ ఖాన్ మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పాలయింది. సత్తి కుమార్ యాదవ్ ఎన్నికల సమయంలో ఆ కుటుంబాన్ని సందర్శించి పిల్లల విద్యా బోధన కోసం తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. పిల్లల్లో ఒకరిని జీవనజ్యోతి పాఠశాలకు మరొకరిని ఆర్డిటి పాఠశాలలో చేర్పించి వారికి కావలసిన సదుపాయాలను మంత్రి ఏర్పాటు చేసినట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ పేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవగానే ఇప్పటికే ధర్మవరం నియోజవర్గంలోని కనీస సౌకర్యాలను కల్పించడంలో ముందుంటున్నారు. భవిష్యత్తులో భారీ ఎత్తున నిధులను సమీకరింపజేసి ధర్మవరం అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకాన్ని నియోజకవర్గ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

సత్య కుమార్ పేదలకు ఆపద్బాంధవుడుగా మారారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆయనను విన్నవించగానే మరో ఆలోచన లేకుండా సహాయం చేయడంలో ముందుంటున్నారు. పేదలంటే అక్కున చేర్చుకునే సత్య కుమార్ యాదవ్ తాజాగా పేదలకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోనీ 28వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నిరుపేద కుటుంబాలను గుర్తించి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ చందన పలువురు పేదలు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హరీష్ మల్లికార్జున, రాజారెడ్డి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో మాంగల్య షాపింగ్ మాల్‌పై చర్యలు తీసుకుంటాం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంపట్టణంలో ఏర్పాటుచేసిన మాంగల్యషాపింగ్ మాలు మంత్రి సత్యకుమార్యాదవ్, టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్లతో కలిసి చర్చించి ఇక్కడినుండి పంపించేలా చర్యలు తీసుకుంటానని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకంమధుసూదన్రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ధర్మవరం పట్టణం లోని వస్త్రవ్యాపారులు గురు వారం జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూదన్రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. ధర్మవరం పట్టణంలో మాం గల్య షాపింగ్ మాల్ రాకమునుపు తమ వ్యాపారాలు బాగా జరిగేవని, మాంగల్యషాపింగ్ మాల్ వచ్చిన తరువాత మా వ్యాపారాలకు పూర్తిగా దెబ్బపడి ఉపాది కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కావున షాపింగ్ మాల్ ధర్మవరం నుంచి పం పించి మాకు ఉపాది అవకాశాలు కల్పించాలని వస్త్ర వ్యాపారులు కోరారు. స్పందిం చిన చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...తాను గతంలో మీ వద్దకు వచ్చినప్పుడు మాంగల్యషాపింగ్ మాల్ ధర్మవరంకు రావడం వల్ల ఇబ్బందిగా ఉం దని తమ దృష్టికి కొందరు వ్యాపారులు తీసుకువచ్చారని, అప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకషాపింగ్ మాల్ను మూసివేయించే బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చానన్నారు. కావున ఆ మాట ప్రకారం మంత్రిసత్యకుమార్యాదవ్,ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్లతో సమాలోచన చేసి తప్పకుండా షాపింగ్ మాల్ ను పంపించేవిధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బెస్తశ్రీనివాసులు, అడ్డగిరి శ్యాంకుమార్ పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలోని బాధితులను గుర్తించి ఆదుకోండి

**-ఐసిడిఎస్ ను మంచి పాలనా దిశగా తీసుకురావాలి**

**-పరిటాల శ్రీరామ్ కు విన్నవించిన తెలుగు నాడు అంగన్వాడి వర్కర్స్**



**ధర్మవరం మేజర్ న్యూస్.** గత వైసిపి ప్రభుత్వంలో ఐసిడిఎస్ లోని పలువురు అంగన్వాడి వర్కర్స్ ను టిడిపి వారు ఒక ముద్ర వేసి నాన్న ఇబ్బందులు పెట్టడమే కాక సస్పెన్షన్ చేశారని వారందరినీ తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని తెలుగు నాడు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కోరారు. గురువారం అనంతపురంలోని తెలుగుదేశం పార్టీ ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఉమాదేవి తులసి అమ్మ వరలక్ష్మి నడిమి గడ్డపల్లి రాధా శారద మేనక గోవిందమ్మ వైయస్సార్ కాలనీ తులసి రామ తులసమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ మాట్లాడుతూ కొందరిని టిడిపి ముద్రగా వేసి సస్పెండ్ చేశారని సస్పెండ్ అయిన అమాయక అంగన్వాడీలను తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ చూపాలని వారు వినరు పత్రంలో పేర్కొన్నారు. కొందరు అంగన్వాడీలను అక్రమంగా పోలీస్ స్టేషన్ వైపు తిప్పుతూ మానసికంగా హింసిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ధర్మవరం ఐ సి డి ఎస్ లో పాలన గాడి తప్పిందని మంచి అధికారులను నియమించి వచ్చే పథకాలన్నీ అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం పై ఉందని వారు పేర్కొన్నారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అర్హులకు అందినప్పుడే వాటికి సార్థకత ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో అక్రమ నియామకాలు జరిగాయని వాటిని విచారించి చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ప్రధానంగా ఎక్కడో ఉన్న వ్యక్తులు ఆధార్ కార్డులు మార్చుకొని మరోచోట ఉద్యోగాలు చేస్తున్నారని వాటి వల్ల స్థానికంగా ఉండే వారు నష్టపోవాల్సి వస్తోందన్నారు. అటువంటి వారిని విచారించి వారు ఎక్కడి నుంచి వచ్చారు తిరిగి అక్కడికే పంపడం వల్ల ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఐ సి డి ఎస్ కార్యాలయంలో జరిగే సమావేశానికి మంత్రి సత్తి కుమార్ యాదవ్ తో కలసి మీరు కూడా రావాలని పరిటాల శ్రీరామ్ ను వినతి పత్రంలో కోరారు. ధర్మవరం ఐసిడిఎస్ లో జరుగుతున్న అక్రమాలకు అవినీతినీ రూపుమాపి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో సౌకర్యాలపై పరిటాల సునీత ఫోకస్

**-అన్ని అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ..**





**రామగిరి మేజర్ న్యూస్:**ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న సమస్యల మీద పరిటాల సునీత ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా విద్యకు సంబంధించిన అంశాల మీద వరుసగా రివ్యూ చేస్తున్నారు. తాజాగా రామగిరి మండల కేంద్రంలో ఉన్న ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ తో గురువారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఆమె సమావేశమయ్యారు. కళాశాలలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి.. ఇంకా ఏమేమి కావాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా కళాశాలకి అంబులెన్సు, మిని బస్, ఎల్.సి.డి ప్రొజెక్టర్, సి.సి కెమెరాలు కావాలని, కాంపౌండ్ వాల్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అన్ని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని.. త్వరలోనే వీటిని మంజూరయ్యేలా చూస్తామని సునీత అన్నారు. విద్య విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడదని ఆమె స్పష్టం చేశారు...

## గుండెపోటుతో చేనేత కార్మికుడి మృతి

**-మృతుని కుటుంబసభ్యులను ఫోన్‌లో పరామర్శించిన మంత్రిసత్యకుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** పట్టణంలోని మూడోవార్డుకు చెందిన గడ్డంశివ(36) గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయాన్ని స్థానిక కూటమి నాయకులు మంత్రి సత్యకుమార్యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మృతుని కుటుంబసభ్యులను ఫోన్ ద్వారా పరామర్శిం చి అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చినట్టు మృతుని కుటుంబసభ్యులు తెలిపారు. అనంతరం మంత్రి ఆదేశాల మేరకు చేనేత కార్మికుడి కుటుంబానికి బీజేపీ కార్యాలయ సిబ్బంది రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## మతపెద్దల ఆశీర్వాదం తీసుకున్న మంత్రి సవితమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మంత్రి సవితమ్మకు మసీదు పెద్దలు మౌళనాలతో గోరంట్ల టీడీపీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆశీర్వాదం ఇప్పించారు. సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలము నుంచి మసీదు పెద్దలు మౌళనాలతో రాష్ట్ర బీసీ సంక్షేమ ఆర్థికంగా బలహీనంగా జౌళి శాఖ మంత్రి సవితమ్మకు ఆయరారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు సిద్దించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు, ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మను కలిసిన అంగన్వాడి వర్కర్స్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో మంత్రి కార్యాలయంలో గురువారం బిసి సంక్షేమ ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత మ్మను మర్యాద పూర్వకంగా కలిసి అంగన్వాడి వర్కర్స్ సమస్యలు వివరించడం జరిగింది. మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందించి మీ సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి భావమ్మ, కోశాధికారి మాబునిస, పెనుకొండ అర్బన్ సెక్టార్ లీడర్లు లక్ష్మీదేవి , సావిత్రమ్మ, పెనుకొండ రూరల్ సెక్టార్ లీడర్లు శాంతి బాయ్, పార్వతమ్మ, గుటూరు సెక్టర్ లీడర్లు సుజాత, సుధామణి, మీనా కుమారి, తురకల పట్నం సెక్టార్ లీడర్లు పద్మ, సరస్వతి, పెద్ద మంతూర్ సెక్టార్ లీడర్లు అనూష, అలివేలమ్మ, మరువ పల్లి సెక్టర్ లీడర్ శ్యామల గౌరీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై తహశీల్దార్‌కు వినతి



తనకల్లు, మేజర్ న్యూస్ : రైతు సమస్యలపై సిపి ఐ అనుబంధ ఏపీ రైతు సంఘం సభ్యులు గురువారం తహసి ల్దార్ శోభా సువర్ణమ్మ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన వేరుశనగ, కంది, వరి విత్తన కాయలు 90 శాతం సబ్సిడీ ధరకే ఇవ్వాలని, అలాగే కల్తీ విత్తనాలను అరికట్టి వాటిని విక్రయించే వారిపై చర్యలు తీసు కోవాలని అన్నారు. ప్రతి కౌలు రైతుకు పంట సాగు సాయం కింద ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వా లన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథక మును వ్యవసాయ మును అనుసంధానం చేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల పెన్షన్ ఇవ్వాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినేత్ర పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, కౌలు రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, రైతు సంఘం నాయకులు కరీముల్లా, వెంకటేష్, శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు.

## రాయితీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ

కదిరి(అమడగూరు) మేజర్ న్యూస్ : అమడగూరు మండల రైతులకు మండలంలోని పశు వైద్యశాలలో పశుగ్రాస జొన్న విత్త నాలను 75 శాతం రైతులకు పంపి ణీ చేస్తున్నట్లు పశువై ద్యాధికారి హరినాథ రెడ్డి తెలిపారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డుతో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రజలతో వైద్యశాలలో సంప్రదిస్తే జొన్న విత్తనాలు పొందవచ్చు అన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి...



లేపాక్షి మేజర్ న్యూస్: స్థానిక మండలంలోని రైతులకు సకాలంలో వర్షాలు రావడంతో అనేక మంది రైతులు వేరుశెనగ, కంది ఇతర పంటల సాగు కోసం సంసిద్ధంగా ఉన్నారు. కానీ రైతులకు అవసరమైన విత్తనాలను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా సహకరించె పరిస్థితుల్లో లేనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు, రైతులుకు అవసరమైన విత్తనాలను, ఎరువులను అందించాలని బ్యాంకులో ఉన్న రుణాలను రూ.రెండు లక్షల వరకు మాఫీ చేయాలని, బ్యాంకులో ఉన్న బంగారు రుణాలను మాఫీ చేయాలని, రైతులకు ,కౌలు రైతులకు సాగు సాయం కోసం ఒక ఎకరంనకు రూ.15000 లు అందించాలని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు సాగు కోసం రూ. 20 వేలు బ్యాంకు ఖాతాలలో వెంటనే జమ చేయాలని,50 సంవత్సరాలు పూర్తయిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, తదితర అనేకంశాల పైన ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఏపీ రైతు సంఘం రైతుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని గోవిందరెడ్డి రైతు సంఘం నాయకుడు, వెంకటేషప్ప, శంకర రెడ్డి, హరి, నాగప్ప, గంగప్ప, మహబూబ్ బాషా తది తరులు గురువారం స్థానిక తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.

## జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

**విజయవంతం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపు..**

కూడేరు, మేజర్ న్యూస్ : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జులై 7వ తేదీన వరంగల్ వేదికగ జరగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయాలని ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి, వి హెచ్ పి ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎం ఆర్ పి ఎస్, వి హెచ్ పి ఎస్ అనుబంధ సంఘాల నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విహెచ్పిఎస్.రాష్ట్ర అదికార ప్రతినిది ఓ.పెద్దన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ అస్తిత్వానికి, ఆత్మ గౌరవానికి సూచికగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి జులై 7వ తేదీకి 30 ఏళ్ళు పూర్తి కాబోతున్న సందర్భంగ వరంగల్ వేదికగా జరగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతుకు మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పెద్దన్న పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు వెంకటరమణ, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు చోళ సముద్రం శ్రీరాములు, మండల ఉపాధ్యక్షులు వెంకటేశులు, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నరు.



# పట్టణ తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రతిపాదికన చర్యలు

**– జూలై 15 నాటికి తాగునీటి సరఫరా : ఎంపీపీ ఆదినారాయణ యాదవ్**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వనరులు, వసతులు ఉన్నా దశాబ్దాలుగా ముదిగుబ్బ పట్టణ ప్రజలు ఎదుర్కొం టు న్న తాగునీటి సమస్య పరిష్కారానికి... ఎన్నిక ల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేయడంతో గురువారం అధికా రులు యుద్ధ ప్రతిపా దికన చర్యలు చేప ట్టారు. మంత్రి సత్య కుమార్ ఆదేశాలతో ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ ఇంజ నీరింగ్ సలహాదారు శివప్రసాద్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లికార్జున, వివిధ శాఖల అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రజల తాగునీటి అవ సరాల నిమిత్తం ప్రతి రోజు 9 లక్షల లీటర్ల మీరు అవసరమ న్నారు. ప్రస్తుతం సత్య సాయి రక్షిత మంచి నీటి పథకం ద్వారా అవసరమైన మేర నీటి సరఫరా జరుగుతున్న స్థానికంగా పైపులైన్లు, విద్యుత్ మోటార్లు, విద్యుత్ సరఫరా, లో ఏర్పడుతున్న అవాం తరాలు, నిర్వహణ లోపం కారణంగా కావాల్సిన స్థాయిలో నీటి సరఫరా జననం లేదని గుర్తించినట్లు ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ తెలిపారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చ డానికి శాశ్వత పరి ష్కారం చేపట్టడానికి ఎన్ని నిధులైన వెచ్చిం చడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు అన్నారు. జలజీవన్ పథకం ద్వారా ప్రజలకు అవ సరమైన మాయరా శాశ్వత తాగునీటి అందించడానికి తీసు కోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయడానికి ప్రతిపా దనలు రూపొందిం చామన్నారు. దీనిపై కేంద్ర అధికారులతో మంత్రి సంప్రదింపులు చేపట్టారన్నారు. ఎన్ని కల హామీ, ప్రజల అవ సరాలను తీర్చడానికి యుద్ధ ప్రతిపాదించిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సంబంధిత అధికారుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించామన్నారు. పట్టణ నీటి సరఫరా లో ఏర్పడ్డ అడ్డంకుల ను గుర్తించి సరి చేయ డానికి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశామ న్నారు.జూలై 15 నాటికి పట్టణ నీటి సమస్య పరిష్కరించ డానికి, పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారన్నారు. పట్టణ ప్రజల తాగు నీటి అవసరాలకు ఏ మేరకు నీరు కావాలి, ప్రస్తుతం ఏ మేరకు సరఫరా అవుతున్న విషయాలను ఆర్డబ్ల్యూ ఎస్ అధికారుల నుండి ఆరా తీశారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు సో కకుండా వాటిని అరి కట్టడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష అయిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పేరుకు పోయిన చెత్తాచెదా రాలను స్థానిక పంచా యతీ పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని, పట్టణంలో పేరుకుపో యిన చెత్తాచెదారా లను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీపీ సూచించారు.

## చోళసముద్రం సచివాలయంలో ప్రోటోకాల్ ప్రకారం చిత్రపటాలు ఏర్పాటు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చోళ సముద్రం సచివాలయంలో గురువారం నాడు తెలుగుదేశం,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చిత్రపటాలను ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ అధికారులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు.ప్రజా సమస్యలను పరిష్కారం దిశగా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్, తెలుగుదేశం మాజీ మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ జయచంద్ర, జనసేన నాయకులు సురేంద్ర ,బిజెపి నాయకులు నాగేంద్ర ,గంగప్ప, సిద్ధప్ప ,ఎల్. నారాయణస్వామి, చెన్నారెడ్డి, పెద్ద లక్ష్మన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ఆగేనా?

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలో వైసీపీ నాయకుల ఇసుక అక్రమ రవాణాకు అడ్డు అదుపులేకుండా పోయింది. పామిడి, అప్పాజిపేట, కత్రిమల గ్రామాల్లో పెన్నానదిలో గతంలో రాత్రిళ్లు అక్రమంగా ఇసుకను తరలించేవారు. ప్రస్తుతం దర్జాగా పట్టపగలు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఎవరైనా నిలదీస్తే అభివృద్ధి పనులకు అంటూ బెదిరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఎవరితో మాట్లాడుతావ్ అంటూ పోలీసు అధికారుల పేర్లు చెప్పి ఎదురుదాడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఆ ఇసుకను వైసీపీ నేతలు, వైసీపీ మద్దతు దారుల ఇళ్లకు తరలిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పట్టపగలు యథేచ్ఛగా ఇసుకను తరలించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయంపై సీఐ రాజశేఖర్రెడ్డిని వివరణ కోరగా... ఇసుకను తరలిస్తున్న ఒకటి, రెండు ట్రాక్టర్లను అడ్డుకొని విచారించామ న్నారు. ఆర్డీటీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలకు ఇసుకను తరలిస్తున్నట్లు చెప్పడంతో చర్యలు తీసుకోలేదన్నారు. అక్రమ ఇసుకను తరలిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## నవోదయకు విద్యార్థిని గగన ఎంపిక



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఏవీఎస్ ట్రెడర్స్ ఆదినారాయణరెడ్డి కుమార్తె ఇందు కూరి గగన నవోదయ విద్యాలయంలో 9వతరగతి ప్రవేశానికి ఎంపికైనట్లు తెలిపారు. జీవనజ్యోతి పాఠశాలలో 8వతరగతి చదువుకుంటూ 2024-25 నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ హాజరై ప్రకటించిన ఫలితాల్లో ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఓసి కేటగి రిలో డివిజన్ స్థాయిలో విద్యార్థిని ఇందుకూరి గగన ఒకరు మాత్రమే నవోదయ విద్యా లయంలో ఎంపికైనట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి నవోదయ విద్యా లయంలో ప్రవేశానికి ఎంపికైన సందర్భంగా తల్లిదం డ్రులు, వడ్డివారిపల్లి గ్రామస్తులు ఉపాధ్యా య బృందం హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రిని కలిసిన జనసేన బిజెపి, నాయకులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పెనుగొండ లో బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి శ్రీమతి సబితమ్మ ని పుట్టపర్తి బిజెపి జనసేన నాయకులు గురువారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు బిసి సంక్షేమ హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేక విధ్యార్థులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని వసతులు కల్పించాలని, బిసి హాస్టళ్లు ఆధునీకరణ పనులు చెపట్టాలని, చేనేత కార్మికులకు గిట్టుబాటు ధరలు లభించక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారి సమస్యల పైన స్పందించాలని కోరారు. చేనేతరంగాన్ని అభివృద్ధి పరిచె విధంగా చేనేత పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలని కోరారు . అనంతరం ఆమెను దుశాలువాతో సత్కరించి సత్యసాయి బాబా వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కల్లుగీత కార్మికుల కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ అంగడి రామాంజనేయులు, జనసేన జిల్లా కార్యదర్శి బోగ్రం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటివద్ద పెన్షన్లు అందించేందుకు సర్వం సిద్ధం : కలెక్టర్



పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద జులై 1న పెన్షన్ల పంపిణీ చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ శ్రీ సత్య సాయి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కోసం శనివారం బ్యాంకుల ద్వారా నిధులు విత్ డ్రా చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా 50 గృహాలకు మ్యాపింగ్ చేపటాల్సి ఉందని,శుక్రవారంలోపు వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా పెండింగ్ లో ఉన్న గృహాలకు మ్యాపింగ్ పూర్తి చేస్తామన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం జిల్లా ఎస్పీతో మాట్లాడడం జరిగిందని, పెన్షన్ల పంపిణీలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. పెన్షన్ల పంపిణీ అనంతరం లబ్ధిదారుల నుంచి అక్నాలెడ్జ్మెంట్ తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, సజావుగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 544 వార్డు, గ్రామ సచివా లయాల్లో 4,852 మంది సిబ్బంది ఉన్నారని ,వార్డు గ్రామ సచివాలయ పరిధిలోని లబ్దిదారులకు ఎలాంటి సమస్య లేకుండా ఒకటి, రెండు రోజుల్లోనే ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అక్షయ్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్డిఏ పిడి నరసయ్య, గ్రామ సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి తో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే అత్యంత ప్రాధాన్యత

### – జిల్లా ఎస్పీ గౌతమిశాలి




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని పోలీసు అధికారులు , సెబ్ విభాగం అధికారులతో ఎస్పీ గౌతమిశాలి నెలవారీ సమీక్షా సమావేశం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. జిల్లాలో నమోదైన ఎం.సి.సి కేసులు, ఫోక్సో, గ్రేవ్ యూ.ఐ, ఎస్సీ ఎస్టీ, మహిళలపై జరిగిన నేరాలు, తదితర కేసులను సబ్ డివిజన్ వారీగా సమీక్ష చేశారు. ఈ కేసుల్లో మరింత పురోగతి సాధించాలని సూచనలు చేశారు. రౌడీషీటర్లు, కిరాయి హంతకుల కదలికల పై నిఘా వేయాలి. ప్రస్తుతం వారి తాజా సమాచారం/ పరిస్థితులు, ప్రవర్తన తీరుపై ఆరా తీయాలాన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి. రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోయినా మొత్తం ఆ కుటుంబమే నాశనం అవుతుందని గుర్తించాలి. ప్రతీ ఒక్కరూ గట్టి సంకల్పం, కార్యాచరణ ప్రణాళికతో రోడ్డు ప్రమాదాల కట్టడికి పని చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు, వి.ఐ.పి ల భద్రత, సంచలనాత్మక నేరాలు జరిగిన సమయాలలో పోలీసులు ఏమి చేయాలో ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ప్రాధాన్యత ప్రకారంగా వీటికి పరిష్కారం ఎలా చూపాలో తెలియజేశారు. మట్కా, పేకాట, మత్తు పదార్థాలు, నాటు సారా, కట్టడి పక్కాగా ఉండాలి. జిల్లాలో ఎక్కడ జూదం జరిగినా సహించం. ఎవరైనా ప్రోత్సహించినా, సంబంధాలు కొనసాగించినా చర్యలు తప్పవు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలన్నారు. బేసిక్ పోలీసులో భాగంగా డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, పెట్టీ కేసులపై దృష్టి పెట్టాలి. రికార్డుల నిర్వహణ మంచిగా ఉండాలన్నారు. పేకాట, నాటు సారా, కర్నాటక లిక్కర్ లపై దాడులకు వెళ్లిన సందర్భాలలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. మానవ హక్కులు భంగం కల్గకుండా చర్యలుండాలి. కోర్టు ఉత్తర్వులు పక్కాగా పాటించాలి. నిందితులను పోలీసు స్టేషన్లకు తీసుకొచ్చినప్పుడు నిబంధనల ప్రకారమే జరగాలన్నారు. రాత్రి వేళల్లో నిర్వహించే నిఘాలో భాగంగా బీట్స్, పెట్రోలింగ్, రోడ్ సేఫ్టీ బృందాలు, సి.సి కెమేరాలు, కంట్రోల్ రూం సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలిఇన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, డీఎస్పీలు ఎం.ఆంథోన ప్ప, టి.వి.వి ప్రతాప్, బి.శ్రీనివాసులు, శివభాస్కర్ రెడ్డి, మునిరాజ ( ఏ.ఆర్ )పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, సెబ్ పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### – హాకీకి పూర్వవైభవం వచ్చేలా కృషిచేస్తాం : టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్




ధర్మవరం మేజర్ న్యూస్ : ప్రతి క్రీడాకారుడు హాకీ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో గురువారం నిర్వహించిన 13వ హాకీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ సీనియర్ బాలుర హాకీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు హాజరై ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ధర్మవరం అంటే పట్టుచీరలు ఎలా గుర్తుకు వస్తాయో అలాగే హాకీ క్రీడ కూడా గుర్తుకు వస్తుందన్నారు. ధర్మవరాన్ని అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాబివృద్ధిని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం సత్యసాయిజిల్లా హాకీ జనరల్ సెక్రటరీ బంధనాధం సూర్యప్రకాశ్రావు ఈ హాకీ క్రీడల పోటీల్లో 17 జిల్లాల జట్లు పాల్గొంటున్నాయన్నారు. మొదటి రోజు విజేతగా నిలిచిన జట్లు గురువారం ఉదయం ఎన్టీఆర్, ఏలూరు జట్లు తలపడగా 18-0గోల్స్ తేడాతో ఎన్టీఆర్ జట్టు విజయం సాదించింది. అదేవిధం గా ప్రకాశం, వైఎస్ఆర్ జట్టు తలపడగా 8-0గోల్స్ తేడా విజయం సాదించగా, శ్రీకాకుళం, తిరుపతిజిల్లా జట్లు, తలపడగా 1-4 గోల్స్ తేడాతో తిరుపతి జట్టు గెలు పొందింది. అదేవిధంగా కాకినాడ- క్రిష్ణజట్లు తలపడగా 12-0గోల్స్ తేడాతో కాకినాడ జట్టు విజయంసాదించగా, అన్నమయ్య, విశాఖపట్నంజట్లు తలపడగా 1-2 గోల్స్ తేడాతో గెలుపొందగా అనకాపల్లి, అనంతపురంజిల్లా జట్లు తలపడగా 3-3 గోల్స్ చేసి డ్రా అయింది. అదేవిదంగా నెల్లూరు-గుంటూరు జట్లు తలపడగా 3-3 గోల్స్ చేసి డ్రాఅయింది. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ హాకీ సీఈఓ నిరం జన్రెడ్డి, హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణుక్యరాజు, జనరల్ సెక్రటరీ హర్షవర్ధన్. కోశాధికారి తామస్ పీటర్, సత్యసాయిజిల్లా హాకీ అసోషియేషన్ ప్రతినిధులు సూర్యప్రకాశ్, ఉడుముల రామచంద్ర, అంజన్న, విశ్వనాథం, ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ఎల్ నరేంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి రామోజీ

### – మంత్రి సవితమ్మ



పెనుకొండ, మేజర్ న్యూస్ : బీసి సంక్షేమ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి సవితమ్మ రామోజీ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రామోజీ రావు చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం సవితమ్మ మాట్లాడుతూ దార్శినికుడు మీడియా దిగ్గం ఆదర్శవంతమైన పారిశ్రామిక వేత్త ప్రజల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన వ్యక్తి పద్మ విభూషన్ రామోజీరావుని తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన రామోజీరావు. ఆయన లేని లోటు పూడ్చలేనిది. కలమే ఆయుధం గా సమాజంలో చైతన్యం నింపేందుకు రామోజీరావు అహర్నిశలు శ్రమించారు. జర్నలిజం రంగంలో కొత్త ఒరవడి సృష్టించారు. కళా రంగం, పర్యాటకం, ఆతిథ్యం, జర్నలిజం వంటి పలు విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన దార్శనికుడు రామోజీ రావు అన్నారు. సాధారణ వ్యక్తిగా జీవితం ప్రారంభించి అసాధారణ స్థాయికి అంచలంచెలుగా గా ఎదిగిన ఆయన ప్రస్థానం, జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని మంత్రి సవితమ్మ తెలియజేశారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు




# పనిచేయని సిటి స్కాన్..

### – రోగుల అవస్థలు – పట్టించుకోని అధికార యంత్రాంగం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సీటీ స్కాన్ కేంద్రాన్ని మధ్యాహ్నం మూడు గంటల నుంచి 5 గంటల వరకు ఎలాంటి సమాచారం లేకుండా పనిచేయ లేదు. దీంతో అక్కడికి చేరుకున్న రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. నిత్యం రద్దీగా ఉండే సిటీ స్కాన్ ఎలాంటి సమాచారం లేకుండా వ్యవహరించడంపై రోగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. గంటల తరబడి వేచి ఉన్న రోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది. ఇలా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# నిర్వాసితుల ఆమోదం మేరకే కదిరి గేటు రైల్వే బ్రిడ్జి

**-ఆ దిశగా మంత్రి సత్య కుమార్ దృష్టి**
**-వంతెన నిర్మాణం కోసం**
**పలు ప్రదేశాలను పరిశీలించిన అధికార బృందం**



**ధర్మవరం మేజర్ న్యూస్.** పట్టణంలోని కదిరి రైల్వే గేట్ వద్ద వంతెన నిర్మాణాన్ని ప్రజలకు అనుకూలంగా ఉండి, ఎవరూ నష్టపోకుండా నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నది రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ గారి ఉద్దేశమని వంతెన పరిశీలన బృంద సభ్యులు తెలిపారు. మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని కదిరి రైల్వే గేట్ వద్ద వంతెన పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. మంత్రివర్యులు సత్యకుమార్ ఇంజనీరింగ్ సలహాదారు శివప్రసాద్ రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ నాగపుల్లంరావు, కమీషనర్ రామ్ కూమార్ గతంలో ఉన్న అలైన్మెంట్ కాకుండా ఇతర ప్రదేశాలలో వంతెనను నిర్మించే విధంగా అధికారులు పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు సత్య కుమార్ గారు వంతెన నిర్మాణంలో ప్రజలు ఎక్కువ నష్టపోకుండా, మరోవైపు తక్కువ ఖర్చుతో అందరికీ అనుకూలమైన ప్రాంతంలో రైల్వే వంతెన నిర్మాణం చేపట్టాల్సిందిగా ఆదేశించారని, ఈ విషయమై తాము పలు ప్రాంతాలను పరిశీలించి వంతెన నమునాలను మంత్రికి తెలియజేసి పనుల పురోగతిని వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, సత్య కుమార్ కార్యాలయ సిబ్బంది హరీష్, మల్లి, మాజీ కౌన్సిలర్ కోళ్ళమోరం చంద్రశేఖర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలు చేయడమే రోటరీ క్లబ్ ముఖ్యలక్ష్యం

**- రోటరీ క్లబ్ డిజిఎన్ డి కేశవరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలందరికీ సేవలు చేయడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని రోటరీ క్లబ్ డిజిఎన్ డి కేశవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో బిడ్డకు పాలు ఇచ్చు గదిని (బేబీ ఫీడింగ్ రూమ్) ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రోటరీ క్లబ్ లో విధులు నిర్వహిస్తున్న నరేందర్ రెడ్డి వారి నాన్నగారైన కీర్తిశేషులు కొత్తపల్లి ఉలిక్కి రెడ్డి జ్ఞాపకార్థం 45 వేల రూపాయలతో ఈ గదిని నిర్మించి, తల్లులకు అంకితం చేయడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఎంతో అత్యవసర కుటుంబ అవసరాల నిమిత్తం ప్రయాణ సమయంలో బస్టాండులో నిరీక్షణ చేసే సమయంలో తల్లికి పాలు ఇవ్వడానికి ఇటువంటి గదిని ఏర్పాటు చేయడం నిజంగా గర్వించదగ్గ, సంతోషించదగ్గ విషయమని వారు తెలుపుతూ రోటరీ క్లబ్ కమిటీతో పాటు నరేందర్ రెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రోటరీ క్లబ్ తరపున ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం కేవలం ధర్మవరం రోటరీ క్లబ్ కి సాధ్యమైందని వారు తెలిపారు. వందలాదిమంది తల్లులకు ఈ గది ఒక దేవుని గదిగా, వారి సొంతింటి ఇల్లుగా అగుపడుతుందని తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను గుర్తించి బిడ్డకు పాలు ఇచ్చు గదిని ఏర్పాటు చేయుటకు అవకాశం ఇచ్చిన వారికి కూడా ధన్యవాదాలు తెలిపారు. రోటరీ క్లబ్ నాటి నుండి నేటి వరకు భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవలు చేస్తూనే ఉంటుంది అని వారు తెలిపారు. అనంతరం ఇంచార్జ్ డిఎం శ్రీరాములు, ఆర్టీసీ ఉద్యోగులు రోటరీ క్లబ్ వారికి ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణం కోశాధికారి సుదర్శన్ గుప్తా, కృష్ణమూర్తి శివయ్య కొండయ్య రమేష్ బాబు, ఆర్టీసీ ఉద్యోగులు ప్రేమ్ కుమార్, ఓబులేసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థ మీటర్ రీడర్

# కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**- ఎమ్మెల్యే పరిటాల సునీతకు విన్నపం**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్ కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఉద్యోగస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తుల నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ఎస్ ఎస్ బి ప్రధాన కార్యదర్శి దస్తగిరి, అనంతపురం అధ్యక్షుడు రాము మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి విద్యుత్ సంస్థలో మీటర్ రీడర్లుగా పని చేస్తున్నామని, 2018లో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు మా సమస్యలను వివరించగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖ మంత్రి కళా వెంకట్రావు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ లీడర్లను రీడింగ్స్ తో పాటు బిల్ కలెక్షన్ కూడా చేస్తూ నెల రోజులు పనిని కల్పించే విధంగా జీవోను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కానీ 2019లో ప్రభుత్వం మారడంతో మాకు కష్టాలు మొదలయ్యాయని తెలిపారు. మాకు వచ్చే వేతనాల్లో కూడా వైసిపి కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడడం జరిగిందని, కక్ష సాధింపు చర్యలు చేపట్టి మీటర్ రీడర్లకు పని దినాలు తగ్గించి మా కడుపును కొట్టారని తెలిపారు. ఎన్నికల సమయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు వివరించడం జరిగిందని తెలిపారు. మా ప్రభుత్వం రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. ప్రస్తుతం మా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు పరిటాల సున్నితను కోరారు. స్పందించిన పరిటాల సునీత మాట్లాడుతూ తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తూ ఉద్యోగ భద్రత నెలసరి వేతనాలు అమలు చేసేలా కృషి చేస్తారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధ్యక్షులు సలీం భాష, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి, నాగరాజు ,జగదీష్ ,ఆనంద్, రాజు, సురేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే భవిష్యత్తుకు పునాది

**-టిడిపి నాయకులు భీమనేని ప్రసాద్ నాయుడు**



**ధర్మవరం మేజర్ న్యూస్** విద్యతోనే భవిష్యత్తుకు పునాధి అని 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్న కేశవపురం లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశా లలో గురువారం 121 మం ది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగు లు, నోట్బుక్కులు తదితర విద్యాసా మాగ్రిని ఆ వార్డు టీడీపీ ఇన్చార్డ్ భీమనేని ప్రసాద్నాయుడు, టీడీపీ నాయకుడు మాధవరెడ్డిలతో కలిసి ఆ పాఠశాల హెచ్ఎం నాగప్ప పంపిణీచేశారు. ఈ సందర్భం గా భీమనేని ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిం చాలన్నారు. అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లబిస్తుందన్నారు. కష్టపడి చదివితే భవిష్యత్తు మీచేతుల్లో ఉంటుందన్నారు. తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా బాగా చదువుకోవాలని సూచించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని విధాల అండదండలదిస్తున్నారని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# కడుపునొప్పితో చేనేత కార్మికుడు ఆత్మహత్యాయత్నం



**ధర్మవరం మేజర్ న్యూస్:** కడుపు నొప్పి తాళలేక ఓ చేనేత కార్మికుడు గురువారం ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... యాదవవీధికి చెందిన నరసింహులు కూలిమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. గత కొంతకాలంగా నరసింహులు కడుపునొప్పి తాళలేక బాదపడు తుండేవాడు. కడుపు నొప్పి తీవ్రం కావడంతో ఇంటిలో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రదమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసింహులను అనంతపురంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# ఉరి వేసుకొని టిడిపి కార్యకర్త మృతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రంకు చెందిన టీడీపీ కార్యకర్త హెచ్ నరసింహా మూర్తి ఉరి వేసుకొని మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నరసింహా మూర్తి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు గాను రూ. 10వేలు సాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా పార్టీ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనోహర్, బెళ్ళల చెరువు చంద్ర, మూర్తి, గంగాధర్ అంజినప్ప, ఇర్షద్, శ్రీరాములు, మళ్ళీకార్జున, సుధాకర్, ఉదయ్, శంకర, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సేవ చేయడంలోనే సంతృప్తి

**- శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని శ్రీ సత్య సాయి భజన మండలి పాత భజన మందిరం (సుబ్బ దాసు సత్రం) నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు దాదాపు 200 మందికి పాలు, బ్రెడ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. సాయి సేవలో దాతగా పట్టణంలోని పీఆర్టీ వీధిలోని ఎక్కాల సత్యనారాయణ కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి చూపెట్టెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి భజన మండలి సుబ్బ దాసు సత్రం వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. అనంతరం వారికి ఆసుపత్రి ఉద్యోగులు, రోగులు తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు శేషాచారి, వెంకటేష్, వినోద్, రవి, జనార్దన్, కాకుమాను విద్యా సాగర్ పాల్గొన్నారు.



## అకార్న్ ప్రాజెక్టులో ఆన్‌బోర్డ్ అయిన రైతులతో కౌన్సిల్ మెంబర్ల సమావేశం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం రీజన్ ఐదు మండలాలలో అకార్న్ ప్రాజెక్టు నందు ఆన్ బోర్డ్ అయిన రైతులతో కౌన్సిల్ మెంబర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నెదర్లాండ్ రాబో బ్యాంకు వారి సహకారంతో ఎఎఫ్ ఎకాలజీ సంస్థ వారు స్థానిక భాగ్యస్వామ్యం వహించి 15 మండలాలలో మామిడి, చింత, నేరేడు, సపోటా, జామ, చీని, నిమ్మ, ఉసిరి, మొదలగు వృక్షజాతి మొక్కలు 2019 నుంచి 2024 సంవత్సరం లోపు నాటుకున్న రైతులు వారి పొలాల్లో కర్బనాన్ని బంధించినందుకు గాను రైతులకు 20సంవత్సరాలు ప్రోత్సాహం కింద అంటే గాలిలోని కర్బన కాలుష్యాన్ని తగ్గిస్తున్నందుకు గాను రైతులకు ఆగ్రో ఫారెస్ట్ సరళిలో మిశ్రమ పండ్ల వృక్షముక్కలు నాటుకున్న రైతులకు ఈ ప్రాజెక్టు నందు అవకాశం కలదు, రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎఎఫ్ ఎకలాజి సంస్థ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి అటవీ శాఖ కళ్యాణదుర్గం డివిజనల్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దీప మాట్లాడుతూ అటవీ శాఖ ద్వారా అడుగుప్ప, యనమల దొడ్డి, నర్సరీల నందు ఉసిరి, చింత, వేప, నేరేడు, ఎర్రచందనం మొదలగు మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఒక రైతుకు 100 మొక్కలు ఉచితంగా ఇవ్వబడును, కావున ఈ రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమంకు ఎఎఫ్ ఎకాలజీ సెంట్రల్ ఆఫీస్ నుంచి ఎస్ఎడిఎల్ కోఆర్డినేటర్ అమరరుద్రయ్య, అకాన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వీరభద్ర రెడ్డి, యూత్ రిసోర్ సెంటర్ కోఆర్డినేటర్ శివ శంకర్ రెడ్డి, ఎఫ్‌పిఓ కోఆర్డినేటర్ శంకర్ నాయక్, ఫీల్డ్ కోఆర్డినేటర్ శంకర్, ఎంటిఎల్ఎస్, ఫీల్డ్ సూపర్వైజర్ లు, కళ్యాణదుర్గం రీజిన్ 5మండలాల నుండి సెట్టూర్, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, కుందుర్పి, కంబదూర్, గ్రామల నుండి కౌన్సిల్ నెంబర్లు పాల్గొనడం జరిగినది.

## రైతులకు వ్యవసాయ పరికరాలను 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలి : సిపిఐ




**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నందు గురువారం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ అధ్యక్షతన రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకు వ్యవసాయ పరికరాలను 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని నిరసన తెలిపి తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతుల సాగు కోసం 20వేలు మంజూరు చేయాలని కోరారు. అలాగే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. రైతులు ప్రతి సంవత్సరం కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. కల్తీ విత్తనాల అరికట్టి కల్తీ విత్తనాల విక్రయం చేసే షాపు యజమానుల పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఓబిరెడ్డి, కార్యదర్శి ఆదినారాయణ,సిపిఐ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, రామాంజనేయులు ఏఐటీయూసీ నాయకులు వెంకటరమణ, శ్రీనివాసులు యాదవ్, ఉమా గౌడ్ అబ్రహం పాల్గొన్నారు.

## బాలికల భద్రత అందరి బాధ్యత

### - మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాల్య వివాహాలు అరికడదాం - ఆడబిడ్డలను కాపాడుదాం" అనే కార్యక్రమం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా అమ్మాయిలకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు ) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ మరియు మండల విద్యాధికారి శ్రీధర్ విచ్చేసినారు.

ముఖ్య అతిథులు కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపవచ్చునని వారు తెలిపారు. ఆర్‌డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు. అందులో బాగంగా ఆర్ డి టి సంస్థ ప్రతి మండలంలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విధంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని అంతే కాకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం మధ్యలో ఎదురైయ్యే చిన్న చిన్న ఆకర్షణలను త్యాగం చేసినపుడే గొప్పవారు అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర మౌళి, ఉపాధ్యాయులు అపర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ, వైద్య సిబ్బంది సరోజమ్మ, నమృత, జాన్సన్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరకముక్కల గ్రామంలో ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం ఏర్పాటు



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కరకముక్కల గ్రామం నందు ఉచిత గర్భ కోశ చికిత్సా శిబిరంను జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వారి ఉచిత మందుల సరఫరాతో ఏర్పాటు చేయడమైనది. 90% కచ్చితత్వంతో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయు పథకం ప్రాచుర్యనిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతుల అవగాహన కొరకు, గ్రామంలో అన్ని పశువులను పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము ఏర్పాటు చేయడమైనది. రూ.1350లు విలువ గల రెండు సూదులను, రూ.850లు సబ్సిడీ పోగా రూ.500లు మాత్రమే చెల్లిస్తే, మొత్తంగా పేయిదూడలను పొందే సూదులను ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. పైగా, రెండు సూదులు వేసినా కట్టకపోతే రూ.500లు వాపస్ ఇవ్వడం, పొరపాటున కుర్ర దూడ పుడితే రూ.250లు వాపస్ ఇవ్వడం,విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్పర్కార్ వంటి కావలసిన బ్రీడ్ లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉండడం, పుట్టేది పేయిదూడ కనుక ఈనునప్పుడు ఆవుకు కష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20% అధిక పాలనిచే శక్తి కలిగి ఉండడం అనునవి ప్రత్యేక లాభదాయకమైన అంశమలని డి.ఎల్.డి.ఏ., అనంతపురం జిల్లా కార్యనిర్వహణాధికారి అయిన డాక్టర్ టి.వి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందుతుందని, గ్రామములో అత్యధిక పాడి కొరకు పేయిదూడలు మాత్రమే పొందే ఆధునిక సాంకేతిక విప్లవముగా ఈ పథకం మారగలదని ఆశాభావం వ్యక్తపరిచారు. అదే గ్రామంలో పశువులలో చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రానివి లాంటి సుమారు 54పశువులకు గర్భకోశవ్యాధుల నిపుణుడు అయిన డాక్టర్ టి.వి. సుధాకర్ గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణ మందులు 38 వాటికి తాపారు , సాధారణ కేసులు 22 చూసి వాటికి తగు వైద్యం మరియు సలహాలు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా, పాడి పశువులలో మంచి కట్టు శాతం రావటానికి స్థానికంగా అత్యధికంగా లభ్యమగుచున్న సుబాబుల్ ఆకు వాడకం, ఈనిన మూడు నెలల లోపే కృత్రిమ గర్భధారణ చేయించడం, ఎద సూది చేసిన తర్వాత 20 రోజుల పాటు బెల్లం నీళ్లు త్రాగించడం, రోజుకి 100 గ్రాముల ఎముకల పొడి తినిపించడం, మునగాకు, కరివేపాకు మేపడం లాంటి చిన్న చిన్న చిట్కాలు పాటించడం లాంటి విషయాల్లో రైతులకు ప్రత్యేక అవగాహనా సదస్సు పెట్టడమైనది. పశువులకు సరైన పోషణ కొరకు పచ్చి మేత, దాణాలతొ పాటు కొండ చిగిరాకు, మునగాకు, కరివేపాకు, మొలకెత్తిన పెసలు, ఉలవలు, సద్దలు, రాగులు మేపినట్లైతే హార్మోన్స్ లోపం మరియు పోషకార లోపాలు లేకుండా చేసి పశువులను త్వరగ చూలు కట్టించ వచ్చును అని తెలిపారు. గర్భకోశ వ్యాధులతో ఉన్నవాటిని, ఎద లక్షణాల పశువులను, చూడి పశువులను చూపించి వచ్చిన పశు సంవర్ధక సహాయకులకు డాక్టర్ టి.వి.సుధాకర్ ప్రత్యేక శిక్షణ, మెలుకువలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టివి సుధాకర్, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, అనంతపురం వారు, డాక్టర్ పి నరేష్ కుమార్, పశువైద్యులు విడపనకల్ మండల పశుసంవర్ధక సహాయకులు ప్రత్యూష, అమృనాయక్, మహేష్, చిదానంద, బావాజీ, సుధాకర్, రాజకుమార్, రమేష్, ఋషేంద్ర, నరసింహులు, భార్గవి, జోష్నా, సునీత, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్లలో తాగునీటి ట్యాంకు పరిశుభ్రత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా డయేరియా కేసులు నమోదు కావడంతో పరిసరాల పరిశుభ్రత లో భాగంగా గ్రామంలో రక్షిత తాగునీటి ట్యాంకులు శుభ్రం చేసినట్లు గ్రామ సర్పంచ్ దయ్యాల శివమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగభూషణ తెలిపారు. మండల విస్తరణ అధికారి చంద్రమౌళి ఆదేశాల మేరకు గురువారం గ్రామం లో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి నాగభూషణ



గ్రామస్తులకు డయేరియా నియంత్రణ పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని మురికి నీటిని నిల్వల వద్ద ఆయిల్ బాల్స్, అబ్బెట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. తాగు నీటి ట్యాంకును శుభ్రపరచి క్లోరినేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు దయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ పథకాలను ప్రారంభించడం సంతోషదాయకం

**– టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ**



పామిడి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీల అభ్యున్నతి సాధ్యపడు తుందని టీడీపీ ముస్లీం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ రఫీ పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా,దుల్హన్ పథకం, హజ్యాత్రకు రాయితీలు తదితర ఎన్నో సంక్షేమ ఫలాలు అందాయన్నారు. వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలను విస్మరించిందన్నారు. రాష్ట్రంలో తిరిగి టీడీపీ అధికారంలోకి రావడంతో ముస్లిం మైనార్టీలకు అభివృద్ధిపథంలో నడువనున్నారని తెలిపారు. దుల్హాన్ పథకంను పునః ప్రారంభించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫర్రుక్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దూదేకుల గౌస్పీరా, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్ బాషా, మైనార్టీ నాయకులు బాబా, షేక్షావలి, మహమ్మద్ రఫీ, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడికి టీఎన్‌టీయూసీ నాయకుల పరామర్శ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భవన నిర్మాణ కార్మికుడు నరసింహారెడ్డి (42)ను ఎమ్మెల్యే దగ్గుపాటికి ఆదేశాల మేరకు టీఎన్‌టీయూసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంజుల నారాయణ, నగర నాయకులు రామాంజిలు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా టిఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ప్రభుత్వం, కార్మిక శాఖ నుండి కార్మికుడు నరసింహారెడ్డికి తగిన సహాయ, సహకారాలు అందించేలా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లుతామని తెలిపారు.

## భాష్యం విద్యా సంస్థలను సీజ్ చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అపార్ట్‌మెంట్‌లల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న బాష్యం స్కూల్‌ను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని బాష్యం స్కూల్ వద్ద ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వీరేంద్రప్రసాద్, ప్రతిభ భారతి, అబ్దుల్ ఆలం, ఓబులేసు, అరుణ్‌కుమర్, అనిల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాష్యం పాఠశాల యాజామన్యం నిబంధనల ప్రకారం నోటీస్ బోర్డ్ లో ఫీజు స్ట్రక్చర్ పెట్టకుండా వేలకు వేలు ఫీజులు తల్లిదండ్రుల రక్తాన్ని జలగళ్ల పట్టిపీడిస్తుందన్నారు. విద్యాసంస్థలు,భాష్యం పాఠశాలలో పిల్లలకు ఇంతవరకు ప్లే గ్రౌండ్ లేని దుస్థితి లేదన్నారు. విద్యాశాఖాధికారులు స్పందించి వెంటనే బాష్యం పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు , సాయి, చరణ్ హేమంత్,ఆఫ్రిద్ రాజేష్,భీమేష్,చిరంజీవి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రజాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గుత్తి మండలంలోని రజాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్‌కు కారణమైన ప్రిన్సిపాల్,వార్డెన్ ను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు మద్దుల చెరువు వెంకీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్ కు గురైనప్పటికీ అక్కడ ఉన్నటువంటి యాజమాన్యం తల్లిదండ్రులు తేస్తున్న ఫుడ్ వల్ల ఇలా జరిగిందని చెప్పి తమ తల్లిదండ్రుల పైన నింద మోపడం చాలా బాధాకరమన్నారు. రాజాపురం స్కూల్లో శుభ్రత లేకపోవడం, వార్డెన్ నాణ్యతలేని భోజనం 40 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారన్నారు. ఫుడ్‌పాయిజన్ ఘటనపై డిసీవో స్పందిస్తూ తల్లిదండ్రులు తేస్తున్న ఫుడ్ వల్లే విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ జరిగిందని చెప్పి, విద్యార్థుల తల్లిదండ్రుల పైన ఇలా నిందలు వేసి జరిగిన తప్పును కప్పిపుచ్చుకుంటున్నారని విమర్శించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు సన్మానం..



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం నుంచి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన పరిటాల సునీతమ్మను గురువారం నగరంలోని ఆమె నివాసంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చారన్నారు. ఆయన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం లక్షలాది మంది ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఎన్డీఏ కూటమి గెలుపు... మాదిగల గెలుపు అని దళితులకు వివరించి ఓట్లు వేయించి గెలిపించినట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగానే రాప్తాడు ఎమ్మెల్యేను పరిటాల సునీతమ్మను మర్యాదపూర్వకంగా కలసి అభినందలు తెలిపినట్లు దాస్ తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ ప్రజలు పడుతున్న బాధలు, సమస్యలను పరిటాల సునీతమ్మకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అమర్, సిఎం నరసింహులు, దబ్బల శ్రీరాములు , ఓబులపతి,రాము , నరసింహులు,మున్న ,రాయుడు, రామంజి, మసాలా నరసింహులు ,బాల నారాయణ ,సుబ్రమణ్యం, నాగేంద్ర, శ్రీకాంత్,మల్లీ, ఓబీ,ప్రసాద్ ,రాం కొండ పాల్గొన్నారు.

## జూలై 1న 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి

**– జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ వినోద్ కుమార్.వి,**

అనంతపురం మేజర్ న్యూస్ : జూలై 1వ తేదీన 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పెన్షన్ల పంపిణీ పై జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ఎంపీడీవోలు, ఏపీఎంలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ చిన్న పొరపాటు జరగడానికి వీలులేదన్నారు. అత్యంత పక్కాగా పెన్షన్ల పంపిణీ జరిగేలా అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం వెంటనే క్షేత్రస్థాయిలో బృందాలను ఏర్పాటు చేయాలని, సచివాలయ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులైన మండల స్థాయిలోని ఆర్ఐలు, జూనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, బిల్ కలెక్టర్లు, తదితర సిబ్బందిని పెన్షన్ల పంపిణీకి నియమించాలన్నారు. ప్రతి 50 మంది లబ్ధిదారులకు ఒక సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. శుక్రవారం మండల స్థాయిలో ఎంపీడీవో ఆధ్వర్యంలో, నగరంలో, మున్సిపాలిటీలలో పెన్షన్ల పంపిణీ పై సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి పెన్షన్ల పంపిణీపై శిక్షణ ఇవ్వాలన్నారు. శనివారం రోజు పెన్షన్ల పంపిణీ అమౌంట్ బ్యాంకు నుంచి విత్ డ్రా చేసుకొని సిద్ధంగా పెట్టుకోవాలని, నగదును బ్యాంకుల నుంచి తీసుకెళ్లేటప్పుడు బందోబస్తు ఉండాలని ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని వార్డుల్లో, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని, ఈ విషయం పంచాయతీ సెక్రెటరీలకు తెలియజేయాలన్నారు. అన్నిచోట్ల బయోమెట్రిక్ డివైసెస్ అవసరమైనన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం లబ్ధిదారుల మ్యాపింగ్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డీఓలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీవోలు, ఏపీఎంలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పరిశ్రమల దినోత్సవం



అనంతపురం , మేజర్ న్యూస్ : అంతర్జాతీయ పరిశ్రమల దినోత్స వమును గురువారం జిల్లా పరిశ్రమల కేంద్రమలోని ఏ.పీ.ఐ.ఐ.సీ, ఎ.పి.యస్.ఎఫ్.సి, జిల్లా పరిశ్రమల కేంద్రము ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశమునకు అధ్యక్షత వహించన జిల్లా పరిశ్రమల అధికారి జి.నాగరాజారావు మాట్లా డుతూ సుక్ష్మ, చిన్, మధ్యతరహా పరిశ్రమల యొక్క ఆవశ్యకతను, వాటి స్థాపన, రాయితీలు , ప్రాధాన్యతను రాష్ట్ర మరియు దేశ అభివృద్ధిలో వాటి కీలక పాత్ర గురించి వివరించారు. ఏ.పీ. ఐ.ఐ.సీ, డి జెడ్ ఎమ్ నాగార్జున మట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు కావలిసిన స్థలము గురించి, పారిశ్రామిక వాడల గురుంచి, వాటి మౌలిక వసతులకు ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి గురుంచి సమావేశములో చెప్పారు. ఎ.పి.ఎస్.ఎఫ్.సి.బ్రాంచ్ మేనేజరు ప్రకాష్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అందిస్తున్న ఋణ సహాయము గురించి, వడ్డీ రాయితీ గురించి, అలాగే రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి సంస్థ అమలు పరచుచున్న పథకాల గురించి విపులముగా సమావేశములో పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. సమావేశంలో వివిధ పారిశ్రామిక యజమా నులు తాము పరిశ్రమల స్థాపనలో ఎదుర్కొంటున్న వివిధ సమస్య లను, ఏ విదముగా పరిష్కరించుకోవాలి అన్న విషయము మీద సమావేశమునకు వచ్చిన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్, ప్రెసిడెంటు శేషాంజనేయులు మట్లాడుతూరాష్ట్ర, కేంద్ర ప్రభుత్వము వారు అమలు చేయుచున్న వివిధ పతకాలను సద్వినియోగ పరచు కొని, పరిశ్రమలను స్థాపించి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర వహిం చాలి అని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశా మునకు జిల్లా పరిశ్రమల కేంద్రము సహాయ సంచాలకులు కె. రాజశేఖర రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రము సిబ్బంది, ఎ.పి.ఎస్. ఎఫ్.సి. సిబ్బంది, ఏ.పీ.ఐ.ఐ.సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను స్థానిక సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జులై 8, 9, 10 తేదీలలో మూడు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన ప్రశ్నించే తత్వం పై అవగాహన ఉండాలన్నారు. విద్య వ్యవస్థలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి అక్రమాలపై పోరాటాలు చేయాల్సి ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో వస్తున్న సామాజిక మార్పులు ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులకు చైతన్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఏఎస్ఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వేమయ్య యాదవ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, చంద్రశేఖర్ రెడ్డి, మహేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల ఎదుట ఆందోళన




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ విద్యార్థి సమైక్య వివిఎస్ఐవి ఆధ్వరంలో ధర్నా స్థానిక నారాయణ పాఠశాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, వివిఎస్ఐ వి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు పట్టిక వసూలు చేయాలని నిబంధనలు ఉన్న ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ప్రతి విద్యా సంస్థలకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మంజునాథ్, హరిక్రిష్ణ, సమీర్, హర్ష, ఆనంద్, తరుణ్, అరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్ర, గణేష్, హరీష్ వివిఎస్ఐవి నాయకులు పతి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఎస్బిఐ డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు లో ఉన్న ఎస్బిఐ బ్రాంచ్ లో విధులు నిర్వహించే డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ (56) గురువారం ఉదయం నగరంలోని ఆది మూర్తి నగర్ లో ఉన్న అపార్ట్మెంటులో గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం వాకింగ్ వెళ్లి తిరిగి తన రూముకు చేరుకున్న ఆయన ఒక్కసారిగా కుప్పకూలి కింద పడిపోయారు. దీంతో గమనించిన వాచ్మెన్ వారి సిబ్బందికి సమాచారాన్ని అందించారు. దీంతో సిబ్బంది 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గుంతకల్లు పట్టణానికి చెందిన ఆయన గుంతకల్లు గుత్తి అనంతపురం ప్రాంతాలలో అత్యంత మెరుగైన సేవలు అందించి మంచి గుర్తింపును సాధించుకున్నారు. ఆయన మృతితో ఎస్బిఐ ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.

## మనం బడికి పోదాం.. బాగా చదువుదాం..

### అవగాహన ర్యాలీలో ఎంఈఓ 2 సాయి కృష్ణ..

కూడేరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని, ఎస్టీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మనం బడికి పోదాం కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించరు .రాష్ట్ర, జిల్లా అధికారుల సూచనల మేరకు నేను బడికి పోతా కార్యక్రమం జూన్ 13వ తేదీ నుంచి జూలై 12వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతున్నదని తెలియజేశారు. గురువారం ఎస్టి కాలనీ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి సాయి కృష్ణ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని,ఐదు సంవత్సరాలు పూర్తి అయిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో పేరు నమోదు చేయించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మధ్యాహ్నం భోజనం అందించడం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి వాణి, రాధిక, ఉమ, సుమలత, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు వెంకటరమణ, ఆదిలక్ష్మి, శివప్రసాద్ , పార్ట టైమ్ ఇన్స్ట్రక్టర్ నాగమని, సురేంద్ర,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఆంజనేయులు, గ్రామస్తులు విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వార్డెన్ల పర్యవేక్షణ లోపంతోనే విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

### - వెంటనే వారిని సస్పెండ్ చేయాలి - డీసీవో కార్యాలయం ఏపీ ఎంఎస్ఎఫ్ ధర్నా



అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : గుత్తి మండలంలోని రజాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్, వార్డెన్ పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు తినే ఆహారం కలుషితమై ఫుడ్‌పాయిజన్ జరిగిందని, ఇందుకు కారణమైన ప్రిన్సిపల్, వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏపీ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని అంబేద్కర్ గురుకులాల డీసీవో కార్యాలయం వద్ద ఏపీ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెన్నే ఆనంద్, మంత్రి సుదర్శన్ మాట్లాడుతూ రజాపురం గురుకుల పాఠశాలలో దాదాపు 20 విద్యార్థులు ఫుడ్‌పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డీసీవో మురళీకృష్ణను డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యంపై తల్లితండ్రులు భయందోళనకు గురౌతున్నా రన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత పాటించకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. డీసీవో ఎప్పుడు కూడా గురుకుల పాఠశాలలకు తనిఖీలకు వెళ్లుతుంటారని, అయినప్పటికి ఫుడ్‌పాయి జన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరవృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్, రాప్తాడు ఎస్సీ ఎస్టీ ఫోరం రామంజి, నియోజ వర్గం అధ్యక్షుడు తూముచెర్ల సాకే నరసింహులు, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు మీనుగ రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ రాప్తాడు నరేష్, ఎంఎస్ఎఫ్ మురళి కృష్ణ, గణేష్,రామ్ చరణ్,నాయకులు రమణయ్య ,రాజశేఖర్ ,రాజు ,జై కృష్ణ ,ఓబుళపతి పాల్గొన్నారు.

## రూ.20వేలు పంట పెట్టుబడి సాయాన్ని ఖరీఫ్ సీజన్‌లోనే అందించాలి

### - ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు రూ.20వేలు పంట సాయాన్ని ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లోనే అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాలని గురువారం నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ మొదలవ్వడంతో రైతుల వద్ద పంటలు సాగు చేసేందుకు చిల్లిగవ్వ కూడా లేదని, ఎన్డీఏ కూటమి ప్రకటించిన పంట సాయం రూ. 20వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేస్తే పంటల సాగుకు దోహదపడుతుందని తెలిపారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు మూడు లక్షల వరకు వడ్డీ లేకుండా ఐదుల లక్షల వరకు పావలా వడ్డీతో ఇవ్వాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతాంగానికి చెల్లించాల్సిన నిధులు బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఉచిత విద్యుత్ కి మంగళం పాడేందుకు గాను విద్యుత్ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాలలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును సభలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు అరికట్టి కల్తి విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘము నియోజకవర్గ నాయకులు ఎం..రమేష్,చలపతి నగేష్,వెంకట రాముడు,మండల నాయకులు అక్కులప్ప,రెడ్డెప్ప,నరసింహులు, వెంకటేష్, మహేంద్ర,కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలి

### - గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గుత్తి మండలంలోని రజాపురం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురై దాదాపు 40 మంది విద్యార్థులకు అనారోగ్యానికి గురయ్యారని, విద్యార్థులు పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్, ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులు చదువుకోవడానికి హాస్టల్స్‌కు వస్తే ఆ విద్యార్థులకు సరైనటువంటి భోజనంగాని, తాగునీరుగాని సరైనటువంటి వసతులు లేక అనేక మంది విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు నెల మామూళ్లకు వసూలుకు పాల్పడి విద్యార్థుల పొట్ట కొడుతున్నారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిరంతరం గురుకుల పాఠశాలలోనే స్టాఫ్ ఉండాలని జీవోలు ఉన్నప్పటికీ ప్రిన్సిపల్, వార్డెన్లు స్థానికంగా లేకపోవడం చాలా దారుణం జీవోలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి పూర్తిగా జిల్లా అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.గురుకుల పాఠశాలలో సరైనటువంటి పౌష్టిక ఆహారం అందగా ఎంతోమంది ఆడపిల్లలు అనేక రోగాలకు బారిన పడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం మేల్కొని ఇలాంటివి పునరావృతం కాకుండా విద్యార్థుల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నీట్ పరీక్ష స్కాంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..

### - నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలి...

### - పిడిఎస్ఓ కన్వీనర్ అశోక్ సాకే డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ప్రభుత్వ వైద్య కళాశాలలను వెంటనే ఏర్పాటు చేయాలనీ, దళిత ఆదివాసీ పేద విద్యార్థులను వైద్య విద్య నుంచి దూరం చేసే 107, 108 జిఓ లను రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ అశోక్ సాకే డిమాండ్ చేశారు. గురువారం అనంతపురం గాంధీ విగ్రహం వద్ద పిడిఎస్ఓ, ఎంవైఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మరల తిరిగి నీట్ పరీక్షను నిర్వహించే వరకు కౌన్సెలింగ్ ను నిలిపివేయాలని కోరారు. సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరపాలని, సీబీఐ చేత ఇన్వెస్టిగేషన్ చేసి అవకతవకలు, పేపర్ లీక్ కు పాల్పడిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, నీట్, నెట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎన్.వై.ఎస్ (నవ యువ సమాఖ్య) జిల్లా కన్వీనర్ సాయి చరణ్, పిడిఎస్ఓ జిల్లా కో కన్వీనర్ సంజీవ్ రాజు, ఎస్ కె విశ్వవిద్యాలయం కన్వీనర్ నవీన్, కమిటీ సభ్యులు అశ్రాఫ్ వలి, అభి, క్రిష్టిబాబు, ఎన్.వై.ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## కౌన్సిలర్ సతీష్ కుమార్, నాగరాజ్‌లకు సన్మానం

హిందూపురం మేజర్ న్యూస్:-జనహిత సొసైటీ ద్వారా ఇటీవల నిర్వహిం చిన ఉచిత కంటి చికిత్సలు ను విజయవంతం చేయడానికి సహకారం అందించిన కౌన్సిలర్ సతీష్ కుమార్, సడ్లపల్లి నాగరాజు ను కంటి వైద్యులు డాక్టర్ జింకా కృష్ణ మోహన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ జింక కృష్ణ మోహన్ మాట్లాడుతూ నిరుపేదలకు కంటి చూపును అందించడమే లక్ష్యంగా జనహిత సొసైటీ పని చేస్తుందని సమాజ హితం కోసం చేస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో మాకు సంపూర్ణ సహకారం అందజేసిన ఆది జాంబవత డెవలప్మెంట్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జనహిత సొసైటీ వారి తరపున సన్మానించడ జరిగిందన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి : ఎంఈఓ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రస్తుత వర్షాకాలంలో నీటి నిల్వ, నీటి కలు షితం వలన, అపరి శుభ్ర పరిసరాల వలన ఏర్పడే సీజనల్ వ్యాధు ల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండా లని, సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గురు వారం స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠ శాలలో నిర్వహించిన అవగాహన కార్యక్ర మంలో ఎంఈఓ రమ ణప్ప విద్యార్థులకు సూచించారు. వర్షాకా లంలో సంభవించే డయేరియా నివార ణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించా రు. కలుషిత నీటిని తాగకుండా వేడిచేసిన నీటిని తాగాలని, వీధు లలో లభించే జంక్ ఫుడ్ తినరాదని, వ్యక్తి గత పరిసరాల పరిశు భ్రత పాటించాల న్నారు. దోమలు, ఈగ లు నివారణ చర్యలు తీసుకోవాలని తెలి పారు. డయేరియా నివారణకు వినియో గించే మందుల గురించి, వైద్య సాయం గురించి తెలిపారు. ఓ ఆర్ఎస్ గురించి జింక్ టాబ్లెట్ ల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు



రమాదేవి, ఉపా ధ్యాయులు సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.